ఈ వారంలోనైనా వేతనాలు అందేనా... గోవిందా...!

తిరుపతి విద్య, మార్చి 2 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిననాటి నుంచి ఒక నెలలోనైనా ఒకటో తారీఖు వేతనం చూడలేదని వేతనజీవులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా ఎస్వీయూ ఉద్యోగుల పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. వేతనాలు ఏప్పుడు పడతాయో తెలియని దయనీయస్థితిలో వేతన జీవుల కొట్టుమిట్టాడుతున్నారు. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాకపోవడంతో అధ్యాపకులకు గత మాసం వేతనాలు నిలిపోయాయి. మార్చి 3వతేదీ వస్తోంది జనవరి, ఫిబ్రవరి మాసాల జీతాల కోసం అధ్యాపకులు ఎదురుచూస్తున్నారు. ఈ వారంలోనైనా రెండు నెలల వేతనాలు అందేనా గోవిందా అంటూ వర్సిటీలో ఏ ఇద్దరు ఉద్యోగులు తారసపడినా ఇదే చర్చ అలాగే గత మాసం నాన్ టీచింగ్ స్టాఫ్ సమ్మె సైరన్ మోగిస్తున్నామని హెచ్చరించడంతో అధికారులు హుటాహుటినా శాశ్వత ఉద్యోగులకు డెవలప్మెంట్ ఫండ్ నుంచి జీతాలు అందజేశారు. ఈ నెల ఎప్పటికి జీతం అందుతుందోనన్న అయోమయంలో ఉద్యోగులలో నెలకొంది.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

బ్రహ్మరథంపై ఊరేగిన ఆది శంకరుడు

బంగారుపాళ్యం, మార్చి 2 ప్రభాతవార్త:

మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి బ్రహ్మరథంపై మొగిలీశ్వరుడు ఊరేగారు. ఉదయం మూల విరాట్ స్వామి, అమ్మవార్లకు ఆలయ అర్చకులు ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. రాత్రి వివిధ పుష్పాలు, విద్యుత్ దీపాలతో అలంకరించిన బ్రహ్మరథంపై స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు వుంచి ఊరేగించారు. ఆలయ మాడ వీధుల్లో భక్తుల కోలాటాలు, భజనలు ఊరేగింపు ఘనంగా చేపట్టారు. ఉభయదారులుగా బెంగళూరు ఆక్స్ ఫర్డ్ కళాశాల యాజమాన్యం వ్యవహరించారు. ఇందులో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎంబి విజయకుమార్, ఇఓ మునిరాజులు తదితరులు పాల్గొన్నారు.

కైలాసగిరి ప్రదక్షిణలో ఆదిదంపతులు

శివనామస్మరణతో ప్రతిధ్వనించిన దక్షిణ కైలాస పర్వత శ్రేణులు

(శ్రీకాళహస్తి ప్రభాతవార్త)

శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు భక్త జనం నుంచి విశేష స్పందన వస్తుంది. ఆదివారం జరిగిన గిరి ప్రదక్షిణకుజనం తండోపతండాలుగా కదలి వచ్చారు. శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సతీమణి రిషితా రెడ్డి, చెంచయ్యనాయుడు, ఉభయదారుడు మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, వారి కుటుంబసభ్యులు వెంటరాగా ఇఓ డి.బాపిరెడ్డి, ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎఇఓ లోకేష్‌రెడ్డి,ఆలయ ఉప ప్రధానార్చక కరుణాకర్ గురుకుల్ సిబ్బంది వెంట రాగా 22 కిలోమీటర్ల గిరి ప్రదక్షిణ ఎంతో ఆనందంగా సాగింది. దక్షిణ కైలాసనాధుడు, భూతనాధుడు,కరిచర్మంబాధారి, స్వయంభువు శ్రీకాళహస్తీశ్వరుడు కైలాసపర్వత శ్రేణుల్లో విహరిస్తూ భక్త జనాన్ని కరుణాకటాక్షాలతో అనుగ్రహించాడు. ఆదిదంపతులు నవ వధువులుగా కళ్యాణోత్సవం అనంతరం కైలాసగిరి పర్వతాల్లో గిరిప్రదిక్షణ చేస్తూ గంధర్వ కిన్నెర పురుషార్థ మునిమహర్షులతో పాటు సామాన్య పామర్లకు స్వయంగా తరలివచ్చి దర్శన భాగ్యం కల్పించారు. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో తన కళ్యాణోత్సవానికి హాజరైన మునిమహర్షులకు వీడ్కోలు పలికేందుకు స్వామిఅమ్మవార్లే స్వయంగా తరలివచ్చికైలాసగిరి పర్వత పంక్తుల్లో కొలువు తీరే ముని మహర్షులను వదిలిపెట్టి వెళ్ళేందుకు గిరిప్రదక్షిణ చేస్తారని పురాణ ఇతిహాసాలు పేర్కొంటున్నాయి. భక్తజన బాంధవుడిగా బాసిల్లుతున్న సర్వేశ్వరుడు తన భక్తుల కోసం స్వయంగా తరలివచ్చి దివ్యఅనుగ్రహాన్ని అందించడం గమనిస్తే భక్తుల పట్ల సర్వేశ్వరునికి వున్న ప్రేమ, కరుణాతత్వం ఏపాటిదో చాటిచెబుతుంది. మూగజీవాలకు మోక్షం ఇచ్చి వాటి పేరుతోనే వెలసిన శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో ప్రతి ఉత్సవం భక్తునికే అగ్రపీఠం వేయడం విశేషం. అలాంటి ఉత్సవంలో భక్తజనాల ధరికే సర్వేశ్వరుడు స్వయంగా విచ్చేయడం గిరిప్రదక్షిణగా చెప్పవచ్చు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఋషిరాత్రిగా పేర్కొంటూ విశిష్టమైన కైలాసగిరి ప్రదక్షిణ నిర్వహించారు. ఆలయంలోని అలంకార మండపంలో స్వామిఅమ్మవార్లకు విశేష అలంకారాలు చేసి సప్పరాల్లో వుంచి బోయిలు మోస్తూ గిరిప్రదక్షిణకు తీసుకొని వెళ్ళారు. స్వయంగా శ్రీకాళహస్తీశ్వరుడే గిరిప్రదక్షిణకు బయలుదేరడంతో స్వామిఅమ్మవార్ల వెంట అశేష భక్త జనం శివనామస్మరణలు చేస్తూ గిరిప్రదక్షిణకు తరలివెళ్ళారు. స్వామిఅమ్మవార్ల ఉత్సవ మూర్తులను పట్టణ పురవీధుల మీదుగా నూతనంగా ఏర్పాటు చేసిన దేవుని బాట మీదుగా గిరిప్రదక్షిణ సాగింది. ఆయా మండపాల్లోనూ, వాడవాడలా, ఇంటింటా భక్తజనం స్వామిఅమ్మవార్లకు నీరాజనం పట్టారు. అడుగడుగునా భక్తులు స్వామిఅమ్మవార్లకు కర్పూర హారతులిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఆయా మండపాల్లో సాంప్రదాయ పద్ధతుల్లో స్వామిఅమ్మవార్లను కొలువుదీర్చి విశేష పూజలను నిర్వహించారు. కొండకోనల్లో స్వామిఅమ్మవార్ల రాకకు భక్తజనం మామిడి, అరటి తోరణాలతో సింగారించి వాకిళ్ళు ముందు ముగ్గులు వేసి దేవదేవునికి ఘనస్వాగతం పలికారు. దారిపొడవునా గిరిప్రదక్షిణకు విచ్చేసే భక్త జనాలకు అటు దేవస్థానం, ఇటు స్వచ్ఛంద సంస్థలు మరో వైపు ఆయా గృహస్తులు మంచినీరు, మజ్జిగ, పండ్లు, ప్రసాదాలు, అన్నదానాలు విరివిగా అందించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ సారి గిరిప్రదక్షిణకు అశేషంగా భక్తజనం తరలివచ్చారు. దారిపొడవునా తండోపతండాలుగా భక్తజనం స్వామిఅమ్మవార్ల వెంట నడుస్తూ శివనామస్మరణలు చేస్తూ అచెంచల భక్తితత్వంతో గిరిప్రదక్షిణ నిర్వహించారు. భక్తజనంతో నిండిన కైలాసగిరి పంక్తులు శివహోం అంటూ ప్రతిధ్వనించాయి. నవదంపతులుగా విచ్చేస్తున్న ఆదిదంపతులను తిలకించడానికి భక్తజనం బారులు దారిపొడవునా నీరాజనాలు పట్టారు.

ఆకట్టుకున్న సంప్రదాయ కళలు:

శ్రీకాళహస్తిలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో గ్రామోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ప్రతి రోజు ఉత్సవాలోతో పాటు కోలాటాలు,చెక్క భజనలు,తప్పెట్లు మోతతో, కేరళ పంచవాయిద్యాలు, భజంత్రీలతో సాగుతున్నాయి. ఇక బాణ సంచా కన్నులు మిరుమిట్లు కొల్పుతుంది. కళ్యాణం రోజు ప్రజాప్రతినిధులు అనందోత్సాహాలతో నాట్యాలు చేస్తే సాగగా, గిరిప్రదిక్షణ రోజు ఉభయదారులు బియ్యపు మధుసూధనరెడ్డి దంపతులు ఎంతో ఉత్సాహంగా కోలాటాలు అడుతూ స్వామి అమ్మవార్ల గ్రామోత్సవాన్ని సాగించారు.

అశ్వవాహనంపై కైలాసనాధుడు
సింహవాహనంపై అమ్మవారు



(శ్రీకాళహస్తి, ప్రభాతవార్త)

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో బాగంగా ఆదివారం రాత్రి స్వామి అమ్మవార్లు కన్నులు మిరుమిట్లు గోల్పునట్లు పసిడి వాహనాలపై భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారు అశ్వవాహనంపై,అమ్మవారు సింహావాహనంపై దివ్యాలంకార భూషితులై భక్తులకు దర్శన మిచ్చారు. ఉత్సవాల్లో పదవరోజు స్వామి అమ్మవార్లు కైలాసగిరి ప్రదక్షిణం నిర్వహించి వచ్చిన తరువాత పట్టణంలో ప్రజలకు దర్శనమివ్వటం ఆనవాయితి. ఉత్సవాల్లో సమయపాలనకు ప్రాధాన్యత ఇస్తున్న ఇఓ డి.బాపిరెడ్డి స్వామిఅమ్మవార్ల ఊరేగింపును ప్రారంభించారు.

ఎదురుసేవలో జనం జనం

సాధారణంగా స్వామి అమ్మవార్లు గిరిప్రదక్షిణం అంటే ఆలస్యం జరిగేది.అయితే ఈ ఏడాది గిరిప్రదక్షిణంలో ఆలయ కార్యనిర్వహణాధికారి డి.బాపిరెడ్డి,మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ కోలా ఆనంద్‌కుమార్‌దంపతులు, రంగినేనిచెంచయ్యనాయుడు పాల్గొన్నారు. దాంతో సిబ్బంది కూడా ఉత్సాహంగా పరుగులు తీశారు. చాగంటి కోటేశ్వరరావు ప్రకటన తరువాత గిరి ప్రదక్షిణకు ప్రాధాన్యత పెరిగింది. గ్రామాల్లో భక్తుల సేవల్ని అందుకుంటూ స్వామి అమ్మవార్ల గిరిప్రదక్షిణ సాగింది. తెలుగుగంగ రామాపురం రిజర్వాయర్ సమీపంలోని అంజూరువారి మండపం వరకు వెళ్ళటంతో మోతకూలీలు కూడా స్పీడ్‌గా పరుగులు తీసారు.ఉదయం 9గంటలకు ఊరేగిన స్వామి అమ్మవార్లు ప్రారంభించారు ఎండలు దడపుట్టిస్తున్నా సకాలంలో స్వామి అమ్మవార్లు వచ్చారు. ఎదురుసేవను శ్రీ శుకబ్రహ్మాశ్రమంసమీపంలో ఏర్పాటు చేసారు. ఇక్కడ ఇదో మేళాల సాగింది.

పురప్రదర్శనః

స్వామి అమ్మవార్లను బోయిలు మోసుకొని వచ్చి ఆలయంలో అలంకార మండపంలో ప్రతిష్టించారు. అక్కడ చక్కగా అలంకరించి వాహనాల మండపం వద్దకుచేర్చి అక్కడ స్వామివారిని ఆశ్వవాహనంపై అమ్మవారిని సింహవాహనంపై ప్రతిష్టించి ఉత్సవం జరిపారు.

చిత్తూరులో ఆయుధాలతో అగంతకులు

ముసుగులు ధరించి అర్ధరాత్రి ఇళ్ళ పరిసరాల్లో సంచారం

సిసి ఫుటేజ్ వీడియోలను పోలీసులకు పోస్టు చేసిన దుర్గానగర్ కాలనీ వాసులు

దుర్గానగర్ కాలనీలో ఆయుధాలతో తిరుగుతున్న ఆగంతకులు

చిత్తూరురూరల్, మార్చి 2 ప్రభాతవార్త:

చిత్తూరు నగర పరిధిలో రెండు రోజులుగా అర్ధరాత్రుల్లో కల్లోలం నెలకొంది. గుర్తుతెలియని నలుగురు వ్యక్తులు అర్ధరాత్రి సమయాల్లో దుర్గానగర్‌కాలనీలోని ఇళ్ళ పరిసరాల్లో ఆయుధాలు ధరించి తిరుగుతుండటం, ఈ దృశ్యాలు స్థానిక ఇళ్ళ యాజమానులు ఏర్పాటు చేసిన సిసి కెమెరాల్లో నమోదు కావడంతో ఆ ప్రాంత వాసులు భయాందోళనలు చెందుతున్నారు. ఈ మేరకు టుటౌన్ ఇన్స్ పెక్టర్ నెట్టికంఠయ్యకు దుర్గానగర్ కాలనీకి చెందిన నలుగురు వ్యక్తులు అగంతకులు తమ ప్రాంతంలో ముసుగులు ధరించి ఆయుధాలతో తిరుగుతున్న అగంతకుల సిసి ఫుటేజ్‌లను పంపడంతో పోలీసు శాఖ అప్రమత్తం అయ్యింది. ఓ ఇంట్లోని సిసి కెమెరాలో నలుగురు అగంతకులు ముందు నడచి వెళ్తుండగా అర్ధరాత్రి సమయంలో సైరన్ వేసుకుంటు పోలీసు వాహనం రావడంతో ఆ నలురుగు అగంతకులు ఒక్కసారిగా వెనక్కి పరిగెత్తుకుని వచ్చి ఇళ్ళ పరిసరాల్లో ఎవరికి కనబడకుండా దాక్కొన్న దృశ్యం రికార్డు అయ్యివుంది. దుర్గానగర్ కాలనీలోని ఎదైనా ఇంటిని టార్గెట్ చేసి ఆ అగంతకులు వచ్చారా! లేక ఎదైనా ఇంట్లో దొంగతనం చేసి దోచుకెళ్ళడానికి వీరు అక్కడికి వచ్చి స్కెచ్ వేస్తున్నారా! లేక ఎవరినైనా హత్య చేయడానికి వచ్చారా! అనే విషయాలపై స్పష్టత లేదు. ఈ క్రమంలో చిత్తూరు టుటౌన్ పోలీసులు చిత్తూరు నగర వాసులను రాత్రి సమయాల్లో అప్రమత్తంగా వుండాలని హెచ్చరికలు జారీ చేశారు.

రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు

శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్

గూడూరు, మార్చి 2 ప్రభాతవార్త

రైతుల దగ్గర నుంచి దళారులు, మిల్లర్ల యజమానులు ధాన్యం తక్కువ ధరకు కొనుగోలు చేసి రైతులను మోసం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ హెచ్చరించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ రబీ సీజన్‌లో రైతులు ఎంతో పెట్టుబడులు పెట్టి వరి ధాన్యం పండిస్తారు. సుమారుగా ఎకరాకు 35 వేల రుపాయులు పెట్టుబడులు అవుతున్నాయన్నారు. ధాన్యం పండించిన రైతుకు గిట్టుబాటు ధర ప్రభుత్వం కల్పిస్తుంటే మద్యలో దళారులు, మిల్లర్ల యజమానులు రైతులకు తక్కువ ధరకు కొనుగోలు చేసి మోసం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం రైతులకు పుట్టి కి 19750 రుపాయులు అందిస్తుంటే మద్యలో దళారులు, మిల్లర్ల యజమానులు పుట్టి కు 17000 మాత్రమె అని రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం అందించే గిట్టుబాటు ధరకు మాత్రమే రైతుల దగ్గర దళారులు, మిల్లర్ల యజమానులు కొనుగోలు చేయాలన్నారు. అలా కాకుండా రైతులను మోసం చేస్తే మాత్రం దలారులపైన, మిల్లర్ల యజమానుల పై కఠిన చర్యలు తీసుకుంటానని అన్నారు.

పుష్పపల్లకిపై ఊరేగిన కాళభైరేశ్వరుడు

తవణంపల్లె, మార్చి 2 ప్రభాతవార్త:

మండల కేంద్రం తవణంపల్లెలో వెలసిన శ్రీకాళభైరేశ్వరస్వామివారి దేవస్థానంలో జరుగుతున్న మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరిరోజు ఆదివారం స్వామివారికి పుష్పపల్లకి సేవను వైభవోపేతంగా నిర్వహించారు. మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం ధ్వజావరోహణం, పుష్పపల్లకి సేవను నిర్వహించారు. ఈకార్యక్రమానికి భైరేశ్వరకాలనికి చెందిన బోయళ్ళు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈమేరకు ఆలయ అర్చకులు ఉదయం ద్వజస్థంభంకు ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం ద్వజస్థంభంపై ఎగురవేసిన భైరవపటాన్ని అవతనం చేశారు. తిరిగి రాత్రి అలంకరించిన స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించిన పల్లకిపై వివిధ రకాల వాయిద్యాలు, సాంస్కృతిక ప్రదర్శనల నడుమ గ్రామపురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. ఈకార్యక్రమంలో ఆలయ యువజనసంఘం సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు. ఆలయంలో ఆదివారం జరిగిన ధ్వజావరోహణం, పుష్పపల్లకిసేవ కార్యక్రమాలతో ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి.

ముగ్గురు గంజాయి స్మగ్లర్ల అరెస్ట్

10 కెజిల గంజాయి స్వాధీనం

తడ, మార్చి 2 ప్రభాతవార్త

ఆంధ్రా-తమిళనాడు సరిహద్దుల్లోని తడ వద్ద ఆదివారం ఉదయం పోలీసులు దాడులు జరిపి తమిళనాడుకు చెందిన ముగ్గురు గంజాయి స్మగ్లర్లను పట్టుకున్నారు. వారి వద్ద 10 కిలోల గంజాయి, ఒక సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. తడ మండలం శ్రీసిటీ జీరో పాయింట్ వద్ద వివిధ రకాల బ్యాగుల్లో గంజాయి చెన్నైకి తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉన్న ముగ్గురు నిందితులను పట్టుకొని విచారించినట్లు పోలీసులు తెలిపారు. సుమారు లక్ష రూపాయలు విలువైన 10 కిలోల గంజాయితో పాటు ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు. సూళ్లూరుపేట సిఐ ఎం.మురళీకృష్ణ, తడ ఎస్ఐ కె.కొండప్పనాయుడు మరియు సిబ్బంది ఈ దాడుల్లో పాల్గొన్నారు. తమిళనాడులోని నుంగంబాకంకు చెందిన కె.వడివేలు, నుంగంబాకం హౌసింగ్ బోర్డులో నివాసం ఉన్న డి.కార్తికేయన్, తమిళనాడు తిరువళ్లూరు జిల్లా తిరునిడ్రవూర్‌కు చెందిన ఎ.హరీష్‌లు పట్టుబడినట్లు పోలీసులు తెలిపారు. వీరు ఆంధ్రా ప్రాంతం నుంచి గంజాయిని తమిళనాడు, ఇతర ప్రాంతాలకు తరలిస్తుండగా పోలీసులు ఈ దాడులు జరిపారు. తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, ఎఎస్పీ రవిమనోహరాచారి, నాయుడుపేట డిఎస్పీ చెంచుబాబుల పర్యవేక్షణలో ఈ దాడులు జరిపినట్లు సిఐ మురళీకృష్ణ పేర్కొన్నారు. పట్టుబడిన నిందితులను కోర్టులో హాజరుపరిచారు.

యోగాతో మహిళా పోలీసు ఉద్యోగులపై ఒత్తిడి తగ్గింపు

వారం రోజుల పాటు పోలీసు స్టేషన్లలో మహిళా సాధికారిత వారోత్సవాలు: ఎస్పీ

చిత్తూరురూరల్, మార్చి 2 ప్రభాతవార్త:

మహిళా పోలీసు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది విధి నిర్వహణలో ఒత్తిడిని జయించడానికి ప్రతి రోజు యోగా కార్యక్రమాలు చేపట్టాలని ఎస్పీ మణికంఠ చందోలు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మార్చి 1 నుండి 8వ తేదీ వరకు పోలీసు స్టేషన్లలో మహిళా సాధికారిత వారోత్సవాలు నిర్వహించాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా వున్న పోలీసు స్టేషన్లలో ఆదివారం మహిళా పోలీసు సిబ్బందితో యోగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ యోగా కార్యక్రమం ద్వారా మహిళా ఉద్యోగులకు శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందింకోవడం, యోగా కార్యక్రమం యొక్క ప్రాముఖ్యత చెప్పడం, మహిళా ఉద్యోగినులపై వున్న ఒత్తిడి తగ్గించడం జరుగుతుందన్నారు. ఈ తరహా కార్యక్రమాలతో మహిళలకు శక్తి, మానసిక స్థైర్యం, స్వీయ రక్షణ సామర్థ్యం పెంపొందించడానికి దోహదపడుతాయని ఎస్పీ మణికంఠ చందోలు పేర్కొన్నారు.

తాగునీటి కోసం.. తంటాలు

ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులకు గురై
రెండు నెలలు గడుస్తున్నా పట్టించుకోని విద్యుత్ అధికారులు
ఇబ్బందులు పడుతున్న కల్లూరు గ్రామ ప్రజలు

కేవీబీ పురం, మార్చి 2 ప్రభాతవార్త:

ఉదయం నిద్ర లేచినప్పటి నుంచి రాత్రి నిద్రపోయే వరకు ప్రతి ఒక్కరికి తాగునీరు చాలా అవసరం. వేసవి కాలం ప్రారంభం అవుతుందని తెలిసినా అధికారులు కాని, ప్రజాప్రతినిధులు కాని పట్టించుకు నాథుడు కరువయ్యారు. కేవీబీ పురం మండలంలోని మారుమూల ప్రాంతమైన కల్లూరు గ్రామంలో సుమారు 180 కుటుంబాలు నివాసం ఉంటున్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులకు గురై సుమారు రెండు నెలలు గడుస్తున్నా విద్యుత్ అధికారులు పట్టించుకోకపోవడంతో ఆ గ్రామంలో తాగడానికి నీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ గ్రామంలో నివాసం ఉంటున్న వీరంతా రెక్కాడితఏ కాని డొక్కాడని నిరుపేదలు. ఉదయం నిద్ర లేచి కూలి పనులకు వెళ్లితే మరల తిరిగి సాయంత్రం గూటికి చేరుకుంటారు. ఇంటికి వస్తే తాగడానికి నీరు లేక సుమారు రెండు కి.మీ దూరం నుంచి వ్యవసాయ పొలాల నుంచి తాగునీరు తెచ్చుకుంటున్నారు. కొత్తూరు గ్రామంలో వాటర్ ట్యాంకు ఏర్పాటు చేశారు. పైపులు అమర్చడానికి

మరమ్మతులకు గురైన ట్రాన్స్‌ఫార్మర్
కొత్తూరులో నిరుపయోగంగా ఉన్న ట్యాంకు

మరచారు. విద్యుత్ మోటారు నీరు అవసరాలకు వాడుకోవడానికి తప్ప దాహం తీర్చుకోవడానికి ఒక చుక్క కూడా పనికిరావు. కొత్తూరు గ్రామంలో ప్రజలకు దాహం తీర్చుకోవడానికి సుమారు

పంట పొలాలో నీటి కోసం

ఆరు బోర్లు ఉన్నప్పటికి వాటిలో ఒక్క చేతి బోరు తప్ప మిగతా ఐదు బోర్లు మరమ్మతులకు గురై రెండు సంవత్సరాలు అవుతుందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి కోసం వ్యవసాయ పొలాల దగ్గరకు వెళ్లి నీరు తెచ్చుకుంటేనే కాని మాకు గొంతు తడవదని గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఎవరు అధికారంలోకి వచ్చినా మా సమస్యలను పరిష్కరించే నాథుడు కరువయ్యారని గ్రామ ప్రజలు తమ గోడును వెల్లబుచ్చుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కొత్తూరు గ్రామ ప్రజలు తాగునీటి కష్టాలను తీర్చాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. న తాగునీటి బోర్లు మరమ్మతులకు గురి కావడంతో నీటి కోసం మహిళలు, పిల్లలు, పెద్దలు ఆమడ దూరం వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇకనైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మంచినీటి బోర్లకు మరమ్మతులు చేసి దాహార్తిని తీర్చాలని ప్రజలు కోరుకుంటున్నారు.

లయన్స్ సారధ్యంలో వైద్యశిబిరం

పుంగనూరు రూరల్, మార్చి 2, ప్రభాతవార్త

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం జరిగింది. మదనపల్లి గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నుండి డాక్టర్లు శాశ్వతి, అవినాష్ వివిధ జబ్బులతో శిబిరానికి వచ్చిన రోగులకు వైద్య చికిత్సలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివ, సరళ, ముత్యాలు, వరదారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సిఎం చంద్రబాబుకు నాయీబ్రాహ్మణులు రుణపడిఉంటాం

– టిటిడి బోర్డుసభ్యుడు వైద్యం శాంతారాం

– సిఎం చిత్రపటానికి పాలాభిషేకం !!

కుప్పం, మార్చి 2 ప్రభాతవార్త రాష్ట్రంలోని నాయీ బ్రాహ్మణులు సిఎం చంద్రబాబు నాయుడుకు రుణపడి ఉంటామని టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద సిఎం చంద్రబాబునాయుడు చిత్రపటానికి ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, టిటిడి బోర్డుసభ్యుడు వైద్యం శాంతారాం తదితరులు నాయీ బ్రాహ్మణుల తరపున పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా శా ంతారాం మాట్లాడుతూ సెలూన్‌షాపులు నడుపుకుంటున్న నాయీ బ్రాహ్మణులకు 150-200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వాడుకునేందుకు బడ్జెట్‌లో 400కోట్లు కేటాయించడం హర్షణీయమన్నారు. బిసిలకు ఆదరణ పథకంను మరలా కొనసాగించడంతో పాటు ఆలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణులకు వేతనాలు 25వేలకు పెంచిన ఘనత సిఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. అలాగే రాష్ట్రంలోని 1200 ఆలయాల కమిటీల్లో నాయీ బ్రాహ్మణులకు చోటు కల్పించడం పట్ల సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే అనంతపురం జిల్లాలో నాయీ బ్రాహ్మణులకు ఎమ్మెల్సీ స్థానం కేటాయింపుపై మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారన్నారు. గత వైకాపా పాలనలో జగన్ తమ కులానికి తీరని ద్రోహం చేశారన్నారు. నాయీ బ్రాహ్మణులంతా సిఎం చంద్రబాబు వెంటే ఉంటామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నేత డా॥ వెంకటేష్, మహిళా నేత భాగ్యలక్ష్మి త్రిలోక్, నాయీ బ్రాహ్మణులు పాల్గొన్నారు.

నేడు కుప్పంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

కుప్పం, మార్చి 2 ప్రభాతవార్త

కుప్పం నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సోమవారం కుప్పం మండల కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ తెలిపారు. ఉదయం 10గంటలనుంచి మధ్యాహ్నం 1గంట దాకా ప్రజలనుంచి వినతులు స్వీకరించి వాటి పరిష్కారంకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

శ్రీప్రియ నర్సింగ్‌హోం అధినేత డా॥ సుధీర్‌చే ఉచిత వైద్యశిబిరం

రామకుప్పం, మార్చి 2 ప్రభాతవార్త కుప్పంలోని శ్రీప్రియ నర్సింగ్ హోం అధినేత డా॥ సుధీర్ అధ్వర్యంలో మండలంలోని బళ్ల గ్రామంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సుమారు 300మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించిన డా॥ సుధీర్ వారికి ఉచితంగా మందులు, మాత్రలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యంకోసమే ఈ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డా॥ ప్రశాంత్, మాజీ జడ్పీటిసి మనస్వామి, మండల టిడిపి అధ్యక్షుడు ఆనందరెడ్డి, నేతలు నాగభూషణం, ఎర్రప్ప, సుబ్రమణ్యం, శంకర్, మునిరత్నం, మూర్తి, మురుగేష్,స్థానిక దేశం నేతలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

యువత క్రీడాస్ఫూర్తితో ముందుకుసాగాలి

ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం

శాంతిపురం, మార్చి 2 ప్రభాతవార్త

యువత క్రీడాస్ఫూర్తితో ముందుకుసాగాలని ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం సూచించారు. మండ లంలోని గుండిశెట్టిపల్లిలో నిర్వహించిన షార్ట్‌పిచ్ క్రికెట్ టోర్నీ విజేతలకు ఆయన ఆదివారం బహుమ తులు ప్రదానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువత క్రీడల్లో మెరుగ్గా రాణించి ఉన్నతస్థాయికి చేరాలని సూచించారు. కాగా మొత్తం 22 జట్లు పాల్గొన్న ఈ టోర్నీలో విజేతగా హరి ఎలెవన్ జట్టు నిలవగా రెండో స్థానంలో రాళ్లబూదుగూరు, మూడోస్థానంలో గుండిశెట్టిపల్లి, నాలుగోస్థానంలో కుంబార్లపల్లి జట్లు నిలిచాయి. వీరికి నగదుతో పాటు ట్రోఫీలు బహుకరించారు. కార్యక్రమంలో నేతలు డా॥ వెంకటేష్, మణి, ఉమాపతి, వేదశ్రీ, పవన్ కళ్యాణ్, సురేష్ రవి, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ పెద్దపల్లి గంగమ్మ షికారోత్సవం

కుప్పంరూరల్, మార్చి 2 ప్రభాతవార్త

కుప్పం కొత్తపేటలో వెలసిన ప్రసన్న శ్రీ పెద్దపల్లి గ ంగమ్మ అమ్మవారి షికారోత్స వంను ఆదివారం ఘనంగా నిర్వహించారు. విశేషంగా అలంకరించిన అమ్మవారిని పట ్టణ పురవీధుల్లో ఊరేగించగా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కాగా అమ్మవారిని ఆలయం వద్ద ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం దంపతులు, రాష్ట్ర నేతలు గోపీనాథ్, డా॥ బిఆర్ సురేష్‌బాబు, క్లస్టర్ ఇన్‌చార్జ్ సత్యేంద్రశేఖర్, పార్టీ విస్తరణ కమిటీ సభ్యుడు కన్నన్ తదితరులు దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయ ధర్మకర్త శివకుమార్, కార్యదర్శి వెంకటేష్‌లు మాట్లాడుతూ ఏటా అమ్మవారి జాతరకు ముందు షికారోత్స వం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అమ్మవారిజాతర15రోజులపాటు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నేతలు మంజునాథ్, అప్పు,మునెప్ప, వరదరాజులు, కృష్ణ, మణి, సుకుమార్, లోకేష్, అంజి, రాహుల్, భక్తులు పాల్గొన్నారు.

మామిడి తోటల్లోకి మందుబాబులను రానివద్దు : సుబ్బరాజు

చౌడేపల్లి, మార్చి 2 ప్రభాతవార్త మామిడితోటలు, పంట పొలాల్లోకి మద్యపాన ప్రియులను రానివద్దని అగ్నిమాపక కేంద్రం అధికారి సుబ్బరాజు రైతులకు విజ్ఞప్తి చేసారు. పుంగనూరు పరిసర ప్రాంతాల మండలాల్లో వేసవిలో అధికంగా మామిడి, నీలగిరి, అల్లనేరేడు, చింత వంటివి అగ్నిప్రమాదాలకు గురవుతున్నాయన్నారు. ఆయా ప్రాంతాల్లో మద్యపాన ప్రియులు మద్యంతోపాటు ధూమపానం సేవించి ఆర్పకుండా పారేయడం వల్ల అగ్నిప్రమాదాలు సంభవిస్తున్నాయని తేలిందన్నారు. రైతులు మద్యపాన ప్రియుల నుకట్టడిచేస్తేప్రమాదాలుసంభవించవన్నారు. వేసవిలోఅప్రమత్తంగా వుండాల్సిన అవసరం వుందన్నారు.

బ్లాక్ బస్టర్ బడ్జెట్

– దక్షిణాది రాష్ట్రాల బిసీ సంక్షేమ సంఘ ఇన్‌ఛార్జీ పి.షణ్ముగం

చిత్తూరురూరల్, మార్చి 2 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ఈ ఆర్థిక సంవత్సరం అసెంబ్లీలో 3.22 లక్షల కోట్లతో బడ్జెట్ బ్లాక్ బస్టర్ బడ్జెట్ అని దక్షిణాది రాష్ట్రాల బిసీ సంక్షేమ సంఘ ఇన్‌ఛార్జీ పి.షణ్ముగం, మాజీ టౌన్ బ్యాంకు ఛైర్మన్, తెలుగుదేశం సీనియర్ నాయకులు పి.షణ్ముగం పేర్కొన్నారు. బిసీ సంక్షేమ సంఘ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బడ్జెట్‌లో బిసీలకు ఎన్నడు లేనంత నిధులు కేటాయించారని, ఉమ్మడి రాష్ట్రంలో సైతం బిసీలకు ఇంత పెద్ద మొత్తంలో నిధులు ఏ ప్రభుత్వం కేటాయించలేదన్నారు. బిసీలకు గత ఏడాది బడ్జెట్‌లో 39 వేల కోట్లు కేటాయిస్తే ఈ ఏడాది 47 వేల కోట్లు కేటాయించడం జరిగింద న్నారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర బిసీ సంక్షేమ సంఘ మహిళా ప్రధాన కార్యదర్శి హేమావతి, జిల్లా వడ్డెర సంక్షేమ సంఘ అధ్యక్షులు కె.రవీంద్రరాజు, జిల్లా వడ్డెర యువత అధ్యక్షులు వై.హరిబాబు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘ నాయకులు సివి ప్రతాప్, బి.లావణ్య, రుద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

రేపు రుణ ఇంటర్వ్యూలు

చిత్తూరురూరల్, మార్చి 2 ప్రభాతవార్త:

చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బిసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు పొందడానికి దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు బుధ, గురువారాల్లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం 1 నుండి 25 డివిజన్ల పరిధిలో రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు, బుధవారం 26 నుండి 50 డివిజన్ల పరిధిలో రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు తమ దరఖాస్తులతో పాటు జత చేసిన ధృవీకరణ పత్రాలు, ఒరిజినల్ సర్టిఫికేట్లు తీసుకుని హాజరు కావాలని కమీషనర్ ఓ ప్రకటనలో తెలిపారు.

సమాజాన్ని నిర్దేశించే శక్తి ఉపాధ్యాయ వృత్తికేఉంది

–ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి.

పెద్దపంజాణి మార్చి 2,ప్రభాతవార్త: సమాజాన్ని నిర్దేశించేశక్తి ఒక ఉపాధ్యావృత్తికే ఉందని ఎమ్మెల్యే అమర్నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని శ్రీరామాపురం జెడ్పీహైస్కూల్‌లో హెచ్ఎంగా పనిచేస్తున్న నారాయణ పదవీ విరమణ కార్యక్రమానికి ఆయన తనసతీమణి రేణుకారెడ్డితో కలసి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయవృత్తి ఎంతో ఉన్నతమైందన్నారు. వేలాదిమంది బావి భారత పౌరుల భవిష్యత్తును తీర్చిదిద్దే మహత్తరమైనవృత్తి ఉపాధ్యాయులదేనని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు సమాజంలో గౌరవ ప్రథమస్థానంలో ఉన్నారని వీరుతమ విద్యార్థులను ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దాల్సిన భాధ్యతకూడా ఉందని ఆయన సూచించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతేనికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు పదవీవిరమణ పొందిన అనంతరం ప్రభుత్వ ఉద్యోగులు తమవంతు భాధ్యతగా సామాజిక సేవాకార్యక్రమాల్లో భాగంకావాలని ఆయన కోరారు. అనంతరం హెచ్ఎం నారాయణను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీసభ్యులు,సిబ్బంది,టీడీపీ నాయకులు సుధాకర్ రెడ్డి,నాగరాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా ఆవులకు కృత్రిమ గర్భదారణ

కుప్పం, మార్చి 2 ప్రభాతవార్త సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రాష్ట్ర పశుసంవర్ధకశాఖ,

పశుగణాభివృద్ధి శాఖల అధ్వర్యంలో పాడి సంపద పెంపుకు పైలట్ ప్రాజెక్టును కుప్పంలో చేపట్టింది. రాష్ట్రీయ గోకుల్ మిషన్ రాయలసీమ ప్రాజెక్ట్, నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు (ఎన్‌డిడిబి) ద్వారా పాడి ఆవులకు కృత్రిమ గర్భధారణ చేసే ప్రాజెక్టును ఆదివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నంలు కుప్పంలో లాంఛన ంగా ప్రారంభించారు. రైతులకు చెందిన పాడి ఆవులకు ఉచిత లింగ నిర్ధారిత వీర్యంను సీరం రూపంలో ఇంజక్ట్ చేయడం ద్వారా పాడి ఆవులు కృత్రిమంగా గర్భందాల్చుతాయి. అనంతరం పాడి ఆవులు ఇదివరకే చేసిన లింగ నిర్ధారిత వీర్యం ద్వారా పేయ దూడలు (ఆడ దూడలు)కు జన్మనిస్తాయి. కుప్పం నియోజకవర్గంలో సిఎం చంద్రబాబునాయుడు పాడి పరిశ్రమను అభివృద్ధి చేయాలని భావిస్తున్న విషయం విదితమే. కార్యక్రమంలో వెటర్నరీ ఎడి రెడ్డికుమారి, రాష్ట్ర నేత గోపీనాథ్, పశువైద్యులు, రైతులు పాల్గొన్నారు.

ఆధునాతన రీతిలో కోళ్లపెంపకం లాభదాయకం

కుప్పం, మార్చి 2 ప్రభాతవార్త ఆధునాతన రీతిలో కోళ్ల పెంపకం లాభదాయకమని పౌల్ట్రీ పరిశ్రమ

అధ్యక్షుడు మోహన్‌రావు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక తెదేపా కార్యాలయం సమీపంలో పౌల్ట్రీ పరిశ్రమపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసదస్సుకు ముఖ్యఅతిథులుగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నంలు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ కుప్పం, పలమనేరు ప్రాంతాలు పౌల్ట్రీ పరిశ్రమకు అనుకూల వాతావరణ ం కలిగి ఉంటుందన్నారు. ఇక్కడ ఔత్సాహికులు పౌల్ట్రీ పరిశ్రమలపై దృష్టి సారించాలని కోరారు. గతంలో చేపట్టిన షెడ్లు, కోళ్ల పెంపకంతో నష్టం వాటిల్లేదన్నారు. ప్రస్తుతం ఆధునాతన రీతిలో కోళ్ల పెంపకం చేపడితే లాభదాయకంగా ఉంటుందన్నారు. ప్రజలు కోళ్లకు బర్డ్‌ఫ్లూ వ్యాధి సోకిందని తింటే ఇబ్బందులు పడతారనే అపోహలు వీడాలన్నారు. చికెన్‌ను వంద డిగ్రీల ఉష్ణోగ్రతలో వేడి చేస్తే ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తవని పేర్కొన్నారు. అనంతరం చికెన్ మేళా నిర్వహించి ప్రజలకు ఉచితంగా చికెన్ కబాబ్, ఉడికించిన గుడ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బాలాజీ హేచరీస్ ప్రతినిధి ప్రణీత్, నెక్ రమేష్, వివిధ సంస్థల ప్రతినిధులు శ్రీనివాసులు, వెంకటరెడ్డి, విఎ చంద్రశేఖర్, రాష్ట్ర నేతలు డా॥ బిఆర్ సురేష్‌బాబు, గోపీనాథ్, డా॥ వెంకటేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్‌దాము, కౌన్సిలర్ జాకీర్, రామకుప్పం టిడిపి అధ్యక్షుడు ఆనందరెడ్డి, వెటర్నరీ ఎడి రెడ్డికుమారి, పశువైద్య బృందం పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

అరగొండ బిసీ కాలనీలో మినరల్ వాటర్‌ప్లాంట్ ప్రారంభం

తవణంపల్లె, మార్చి 2 ప్రభాతవార్త: మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అరగొండ బిసీ కాలనీలో ప్రముఖ పారిశ్రామికవేత్త, అర్ధగిరి ఆలయ మాజీ ఛైర్మ న్ పైమాఘం సుగుణాకర్‌రెడ్డి తన స్వంత నిధులతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ఆదివారం ప్రారంభించారు. పైమాఘం సుగుణాకర్‌రెడ్డి తన సొంత నిధులు వెచ్చించి ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌కు ఆదివారం ప్రత్యేకపూజలు నిర్వహించి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ జి.కరీం, సర్పంచ్ మల్లుదొరై ప్రశాంత్‌కుమార్, కార్యదర్శి ఎం.మురుగేశన్, నాయకులు చారాల చలపతి, నాగరాజు, లోకేష్‌లతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

వేసవిలో కొండపై ప్రత్యేక ఏర్పాట్లు : ఏకాంబరం

బోయకొండ(చౌడేపల్లి), మార్చి 2 ప్రభాతవార్త

శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో వేసవిని దృష్టిలో వుంచుకొని యాత్రికులకు ప్రత్యేక ఏర్పాట్లను చేస్తున్నామని ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరం అన్నారు. ఆదివారం కొండదినం కావడంతో ఆయన క్యూలైన్లను పర్యవేక్షించారు. భక్తుల మౌళిక వసతులను పరిశీలించి వారిని అడిగి తెలుసుకొన్నారు. ఉదయాన్నే అర్చకులు, వేదపండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేషాభిషేకం, అలంకరణ గావించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు క్యూలైన్లన్నీ భక్తులతో కిటకిటలాడాయి. మూలస్థాన అమ్మవారి ఆలయంలో మరిన్ని సేవలు కల్పించారు. ఆలయ అధికార, అర్చక, సిబ్బంది యాత్రీకులకు వసతులను సమకూర్చారు.

బదిలీ చట్టం కాదు 1వ తేదీకి జీతం చెల్లించేలా చట్టం

– రాష్ట్ర వైఎస్ఆర్‌టిఎ కోశాధికారి వి.రెడ్డిశేఖర్‌రెడ్డి

చిత్తూరురూరల్, మార్చి 2 ప్రభాతవార్త: ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీల కోసం చట్టం తీసుకురావడానికి ముందు ఉపాధ్యాయులకు ప్రతి నెలా 1వ జీతం చెల్లించేలా చట్టం తీసుకురావాలని రాష్ట్ర వైఎస్ఆర్‌టిఎ కోశాధికారి వి.రెడ్డిశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎక్కడైనా ఉపాధ్యాయులు పూర్తిగా వేతనంగా ఆధారపడి వుంటారని, వారికి రావాల్సిన బకాయిలను సత్వరం చెల్లించినట్లైతే ఉల్లాసంగా బోధన చేస్తారన్నారు. ఉపాధ్యాయులకు ప్రతి నెలా చివరి బ్యాచ్‌లో జీతాలు చెల్లించడం ప్రభుత్వానికి తగదన్నారు. ఉపాధ్యాయులపై యాప్‌ల భారం తగ్గించి సాంకేతిక విధానంను సరళీకృతం చేయాలన్నారు. బదిలీ చట్టంలో ఉపాధ్యాయులకు మైనస్ పాయింట్లు పెట్టినట్లు అయితే ఉత్తమ ఉపాధ్యాయులకు ప్రోత్సాహక పాయింట్లు పెట్టాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీల్లో అక్రమాలు చేశారని ఆరోపించి ప్రస్తుతం కొత్త చట్టం తీసుకువచ్చి బదిలీలను పారదర్శకంగా నిర్వహిస్తామని చెప్పునే మరోవైపు దొడ్డిదారిలో బదిలీలు కొనసాగించడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. బదిలీల ముసాయిదాలో పదోన్నతులు ముందు నిర్వహిస్తే సీనియర్ ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతారన్నారు. ముసాయిదా చట్టంలో అనేక లోపాలు వున్నాయని ఉపాధ్యాయ సంఘాలతో సుదీర్ఘ చర్చలు నిర్వహించి చట్టంలో మార్పులు తీసుకురావాలని ఆయన కోరారు.

నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

చిత్తూరురూరల్, మార్చి 2 ప్రభాతవార్త: ప్రజా సమస్యలను పరిశీలించి సత్వరం పరిష్కరించడానికి కలెక్టరేట్‌లోని నూతన సమావేశభవనంలో సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగనుంది. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు ప్రతి ఒక్కరు తప్పక హాజరు కావాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఓ ప్రకటనలో ఆదేశించారు. అలాగే నియోజకవర్గ, మండల స్థాయిల్లో సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి సంబంధిత అధికారులు అందరు హాజరై ప్రజల నుండి అందిన సమస్యలను పరిశీలించి సత్వరం పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు.

క్రీడలతో శారీరక ఉల్లాసం

చిత్తూరురూరల్, మార్చి 2 ప్రభాతవార్త:

క్రీడలతో ప్రతి ఒక్కరికి మానసిక ఉల్లాసం కలుగుతుందని మాజీ ఎమ్మెల్యే సికె బాబు సతీమణి సికె లావణ్యబాబు అన్నారు. చిత్తూరు పివికెఎన్ డిగ్రీ కళాశాల మైదానంలో ఆదివారం సికె లావణ్యబాబు సికె బాబు క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు శారీర ధారుడ్యం, మానసిక ఉల్లాసం కోసం ఎదేని ఒక క్రీడ ఆడాల్సిందేన్నారు. యువతతో పాటు పెద్దలు సైతం అనునిత్యం క్రీడల్లో పాల్గొంటే జీవితం ఆనందంగా వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సికె బాబు క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు, క్రీడాకారులు, పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

మున్సిపల్ ఛైర్మన్ పదవి దామోదర్‌నాయుడుకు ఇవ్వాలి

కుప్పం, మార్చి 2 ప్రభాతవార్త

కుప్పం మున్సిపల్ ఛైర్మన్ పదవిని వాల్మీకి కులానికి చెందిన మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దామోదరనాయుడు (జిమ్‌దాము)కు ఇ వ్వాలని వాల్మీకి సంఘ నేతలు ఏకగ్రీవంగా తీర్మా నించారు. ఆదివారం స్థానిక జమీం దారు ప్యాలస్ వద్ద వారు సమావేశమయ్యారు. కు ప్పం గతంలో వాల్మీ కి కులస్తుల పాలనలో ఉంటూ అభివృద్ధి చెందిందన్నారు. ఆలయాలకు మాన్యా లు ఇవ్వడం జరిగిందన్నారు. కుప్పం పార్కును సైతం ఇదివరకే పంచాయతీకి అప్పగించారన్నారు. అయితే కుప్పం పట్టణంలో ఇంతవరకు వాల్మీకి కులస్తులకు సముచిత స్థానం లభించలేదన్నారు. ఎన్నో కష్టాలను ఎదుర్కొని తమ కులస్తులు ఇద్దరు కౌన్సిలర్లుగా ఎన్నికయ్యారన్నారు. తమ కులానికి తగు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఈమేరకు సిఎం చంద్రబాబునాయుడు, ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్‌కు తగు తీర్మానపత్రాలుతెలిపారు. నాలుగు మండలాల వాల్మీకి సంఘ నేతలు పాల్గొన్నారు.

పేపర్ కప్పులలో టీ యమా.. డేంజర్ గురూ..

పూతలపట్టు, మార్చి 2, ప్రభాతవార్త

పేపర్ కప్పులో టీ యమా డేంజర్ గురూ అంటూ చాలామంది టీ లవర్స్ రోజుకు నాలుగైదు సార్లు టీ లాగించే చేస్తుంటారు. ఉదయం, సాయంత్రం ఇంట్లో తాగే టీలతోపాటు వీలు దొరికిన ఫ్రెండ్స్ కలిసినా మీటింగ్‌కు వెళ్లిన బయట టి తాగుతుంటారు. కొంతమంది కాఫీ, పాలు తాగుతారు. అయితే బయట ఈ మధ్య చాలామంది పేపర్ కప్స్ వాడుతున్నారు. హోటల్లో యజమానులు గాజు గ్లాసులు, పింగాణి కప్పులను సరిగ్గా శుభ్రం చేయకపోవడం ఇందుకు ఒక కారణమైతే కరోనా తర్వాత ఈ జాగ్రత్తలు మరింత పెరిగాయి. దీంతో ఎప్పుడు టీ తాగిన పేపర్ కప్పుల్లో పోయామని అడిగిమరీ తాగుతుంటారు కానీ పేపర్ కప్పులో టీ తాగడం చాలా డేంజర్ అంటున్నారు. నిపుణులు పరిశోధకులు అందులో కూడా ప్లాస్టిక్ లేయర్ ఉంటుంది. ద్రవపదార్థం ద్వారా దాదాపు ఒకవేళ మైక్రోస్లీ ప్లాస్టిక్ కణాలు మనలోకి చేరుతాయని చెప్పారు. టీపీ రావడానికి అవకాశాలు పెరుగుతాయిట గుండు పోటు గురయ్యే వారిలో చాలామందికి ఈ కారణం కూడా ఒకటని పరిశోధకులు తెల్పారు. మరి మీరు ఇలాంటి కప్పులలో టీ కాఫీ పాలు తాగడం ఇప్పటి నుంచే మానేయడం చాలా

శివపార్వతుల గ్రామోత్సవం

శ్రీకాళహస్తి, మార్చి 2 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలోఆదివారం రాత్రి అంగరంగవైభవంగా స్వామి అమ్మవార్ల గ్రామోత్స వం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగులుగా ఇఓ టి.బాపిరెడ్డి, ఆలయ అధికారులు, సిబ్బంది వెంటరాగా ఉత్స వం భక్తుల ఆనందోత్సాహల మధ్య సాగింది. సంక్రాంతి సందర్భంగా నిర్వహించే గిరిప్రదక్షిణకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఉదయం నుంచి గిరిప్రదక్షిణలో పాల్గొన్న స్వామి అమ్మవార్లను ఆలయానికి చేర్చి అలంకార మండపంలో అలంకరించి గ్రామోత్స వానికి సిద్ధం చేశారు. ఆదివారం రాత్రి స్వామి అమ్మవార్ల గ్రామోత్స వానికి పట్టణంలోని నలుమూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. ఆలయ ఇన్స్పెక్టర్స్ హరియాదవ్, నాగభూషణం, సుదర్శనం పర్యవేక్షించారు. చెన్నైకు చెందిన భక్తకన్నప్ప భక్త బృందం మహిళలు శంఖం పూరిస్తూ ఉత్స వాన్ని ముందుకు సాగించారు. ఉత్స వం నాలుగుమాడావీధుల్లో సాగింది. ఉత్స వంలో ఇఓ బాపిరెడ్డి, డిప్యుటీ ఇఓ ఎన్ఆర్.కృష్ణారెడ్డి, భక్తుల సేవకులు రంగినేని చెంచయ్యనాయుడు, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పోలీసు స్పందన

చిత్తూరురూరల్, మార్చి 2 ప్రభాతవార్త:

ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఎస్పీ మణికంఠ చందోలు ఆధ్వర్యంలో జిల్లా పాత పోలీసు కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటల నుండి పోలీసు ప్రజా ఫిర్యాదుల పరిష్కర వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఎస్పీ మణికంఠ చందోలు హాజరై ప్రజల నుండి సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి సత్వరం పరిష్కరించడానికి చర్యలు తీసుకు

స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షిణం - భక్తుల ఆనందహేల

శ్రీకాళహస్తి,మార్చి 2 ప్రభాతవార్త శ్రీకాళహస్తిలో నిర్వహించే ఉత్సవాల్లో గిరిప్రదక్షిణానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. ఆదివారం సోమాస్కందమూర్తి అయిన శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవేరి జ్ఞానమ్మ అమ్మవార్ల గిరిప్రదక్షిణంలో పాల్గొన్నారు. సుమారు 21 కిలో మీటర్ల గిరి ప్రదక్షిణంలో భక్తులు విశేష స ంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం శుకబ్రహ్మశ్రమం సమీపంలోని మున్సిపల్ ప్రధాన నీటి సరఫరా విభాగం వద్ద వేలాది మంది భక్తులు ఎదురుసేవలో పాల్గొన్నారు. అంతేకాక ఇదో మేళాలా మారింది. సాయంత్రం మూడు గంటల నుంచే గిరి ప్రదక్షిణకు వెళ్ళిన భక్తులు తిరిగి రావటం కనబడింది. పట్టణంలోని ప్రజలకు ఎలాంటి ఆహ్లాదం సమకూర్చే స్థలాలు లేదు కాబట్టి ఎదురుసేవను ఓ మేళాగా మలచుకున్నారు. సువర్ణముఖి నదిలోని ఇసుక తిన్నెల్లో పట్టణానికి చెందిన పురుషులు, స్త్రీలు కలసి సంబరాలు జరుపుకున్నారు. రక రకాలైన ఆటలు, పాటలతో ఆహ్లాదంగా గడిపారు. ఇదో జాతరగా ఇక్కడకు మజిలి దుకాణాలు చేరుకున్నాయి. స్వామి అమ్మవార్లు గిరిప్రదక్షిణం ముగించుకొని రావటంతో శుకబ్రహ్మశ్రమం వద్ద ఆలయ కార్యనిర్వహణాధికారి డి.బాపిరెడ్డి, వారి సహచరులు స్వామి అమ్మవార్లను మోసే కార్యక్రమాల్ని చేపట్టారు.

అన్నదానాలు:

గిరి ప్రదక్షిణం సందర్భంగా కొండ కొనల్లో పలువురు అన్నదాన కార్యక్రమాల్ని ఏర్పాటు చేశారు. వేయి లింగాల కోన వద్ద స్వయుభువు స్వామి ఏర్పాటు చేసిన గోశాలలో వందలాది కిలోల పెసల పప్పుతో తయారు చేసిన పాయసాన్ని పంపిణి చేసారు. వేదాం వద్ద పట్టణ ప్రముఖుడు తీగల కోటేశ్వరరావు జ్ఞాపకార్థం వారి కుమారులు స్వామి అమ్మవార్లను మోసే బోయిలకు చక్కగా భోజనం ఏర్పాటు చేశారు.అలాగే సుమారు రెండు వేల మంది భక్తులకు కూడా సహాపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్ని భాను ప్రకాష్ పర్యవేక్షించారు. కాగా దర్వాజ వారి తోట వద్ద ప్రతి

-ఎదురుసేవకు విశేష స్పందన

ఏడాది సంక్రాంతి, శివరాత్రి బ్రహ్మోత్సవాల అనంతరం నిర్వహించే గిరి ప్రదక్షిణ సందర్భంగా అన్నదానం జరపటం ఆనవాయితి ఈ మేరకు మంగళవారం దర్వాజ వారి తోట వద్ద భారీ ఎత్తున అన్నదానం ఏర్పాటు చేశారు. స్వర్గీయ దర్వాజ రమేష్ వారి కుంటుంసభ్యులు సోదరులు అన్నదానంను పర్యవేక్షించారు.

ఎదురు సేవ- శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించిన గిరిప్రద క్షణ ఆదివారం సాయంత్రం ముగిసింది. ఈ సందర్భంగా శుకబ్రహ్మ శ్రమం సమీపంలోని పదహారుకాళ్ళమండపం వద్ద స్వామిఅమ్మవార్లను కొంత సేపు విడిది నిర్వహించారు. ఈ సందర్భంగా మండపాన్ని భక్తులు దేదీప్యమానంగా ముస్తాబు చేశారు. ఏడాదిలో రెండు సార్లు మాత్రమే కైలాసనాథుడు ఇక్కడకు వస్తారు కాబట్టి విశేషంగా హారతులిచ్చారు. తీర్థప్రసాదాలను అందించారు. కాగా పట్టణానికి చెందిన వేలాది మంది ఎదురుసేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వర్ణముఖి తీరం భక్తుల రాకతో ఓ మేళాగా మారింది. మజిలీ దుకాణాలు, తినుబండారాలు ఎంతో ఆహ్లాదం చోటు చేసుకుంది.

హిందూజా డీమ్డ్ విశ్వవిద్యాలయం కావాలి

-భారతీయ కార్పొరేట్లు దృష్టి పెట్టాలి

తిరుపతి, మార్చి 2 ప్రభాతవార్త:

శరణార్థుల పిల్లలకోసం ప్రాథమిక పాఠశాలగా ప్రారంభమైన హిందూజా కళాశాల డీమ్డ్ విశ్వవిద్యాలయంగా రూపుదిద్దుకోవాలని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఆకాంక్షించారు. విద్యాసంస్థగా 75 సంవత్సరాలు పూర్తిచేసుకున్న హిందూజా పౌండేషన్ ఒక మిలియన్ విద్యార్థులను మేధావులుగా తీర్చిదిద్దేందుకు లక్ష్యం నిర్దేశించుకున్నట్లు హిందూజా పౌండేషన్ చైర్మన్ అశోక్ హిందూజా తెలిపారు.రానున్న ఐదేళ్ళలో ఈ లక్ష్యాన్ని నిబంధతతో చేరుకుంటామన్నారు. సనతనా దేశ సంస్కృతి విద్యలో భాగం కావాలని ఉపరాష్ట్రపతి తెలిపారు. విద్య సమానత్వాన్ని తీసుకువచ్చే అత్యంత ప్రభావంతమైన పరివర్తన యంత్రాంగమని అన్నారు. ఈ కార్యక్రమంలో పౌండేషన్ అధ్యక్షుడు పాల్ అబ్రహం, అధ్యాపకులు, మహారాష్ట్ర గౌవర్నర్ రాధాకృష్ణన్ పాలొన్నారు.

సంక్షేమ శాఖ ఉద్యోగి హఠాన్మరణం

శ్రీకాళహస్తి,మార్చి 2 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని పలు బిసి హాస్టళ్ళలో సుమారు 30 సంవత్సరాల పాటు అటెండర్‌గా పని చేసి అందరిమన్ననలను అందుకున్న పాటలపాటి వాసు(57) ఆదివారం హఠాన్మరణం చెందారు. శ్రీకాళహస్తి, ఏర్పేడు,తిరుపతి, పాపానాయుడుపేట బిసి హాస్టళ్ళలో పని చేసిన ఆయనకు ఇద్దరు కుమార్తెలున్నారు. ఆయన భార్య మృతికి సంతాపంగా గత 15 సంవత్సరాల నుంచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఆదివారం ఉదయం తన ఇంటిలోని ఈచర్‌లో వాలినట్లుంది.మధ్యాహ్నం భోజనానికి తనపెద్ద కుమార్తె మానస వెళ్ళి చూడగా మృతి చెందినట్లు గుర్తించారు. దాంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు చోటు చేసుకున్నాయి. ఆయన మృతికి బిసిహాస్టళ్ళే కాకుండా ఇతర సంక్షేమ హాస్టళ్ళ ఉద్యోగులుకూడా సంతాపాలు తెలిపారు.

రేపు అన్నా చెఱువు వేలం

తిరుపతిరూరల్, మార్చి 2 ప్రభాతవార్త:

తిరుపతి అర్బన్ పరిధిలోని శెట్టిపల్లికి చెందిన అన్నా చెఱువులో చేపల బహిరంగ వేలం మంగళవారం నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యధర్శి నంద్యాల మురళి ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో రెండుసార్లు వేలం పాట వాయిదా పడిన సంగతి చెల్సిందే. ఔత్సాహికులు మంగళవారం జరిగే వేలం పాటలో పాల్గొనాలని కార్యధర్శి మురళి కోరారు.

సాయినగర్‌లో మద్యం షాపు వద్దే వద్దు

తిరుపతిరూరల్, మార్చి2 ప్రభాతవార్త:

తిరుపతిరూరల్ సాయినగర్ గ్రామ పంచాయతీలో మద్యం షాపు నిర్వాహణ వద్దే వద్దని స్థానికులు డిమాండ్ చేసారు. మహిళ బ్యాంకు, వివిధ కళాశాలకు చెందిన హాస్టల్స్, నిరంతరం జన సంచారం చేసే ప్రశాంతంలో మద్యం షాపు ఏర్పాటుపై స్థానికులు మండిపడుతున్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజా శ్రేయస్సును విస్మరించి, లాభార్జనే ధ్యేయంగా కూటమి నాయకులు ప్రయత్నిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎక్సైజ్‌శాఖ అధికారులు స్పందించి జనవాసాల మధ్య మద్యం షాపును తొలగించాలని కోరారు.

మల్లంగుంట సచివాలయంలో ప్రింటర్ చోరీ

-గతంలోను ప్రింటర్స్, కంప్యూటర్స్ చోరీ

తిరుపతిరూరల్, మార్చి 2 ప్రభాతవార్త:

తిరుపతిరూరల్ మండలం మల్లంగుంట గ్రామ సచివాలయంలో రెండు కంప్యూటర్లు, ఒక ఈప్సన్ ప్రింటర్ ఉన్నాయని, గత బుధవారం రాత్రి ప్రింటర్ చోరీకి గురైనట్లు పంచాయతీ కార్యధర్శి బాలసుబ్రమణ్యంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గతంలోను రెండు కంప్యూటర్స్, ప్రింటర్ చోరీకి గురైనట్లు తిరుపతిరూరల్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన సంగతి విదితమే. రెండోసారి మరల అదే సచివాలయంలో ప్రింటర్ చోరీకి గురి కావడం గమనార్హం. ఈ చోరీ ఇంటి దొంగల పనేనా! లేక బయట వ్యక్తులు చోరీ చేసారా అనే అంశాన్ని తిరుపతిరూరల్ పోలీసులు తెల్చాల్సి ఉంది. గ్రామ సచివాలయ అధికారి, సిబ్బంది నిర్లక్ష్యం కారణం గానే ఎలక్ట్రానిక్ వస్తువులు పదేపదే చోరీకి గురైతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. తిరుపతిరూరల్ పోలీసులు స్పందించి చోరీపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రింటర్‌ను తస్కరించినవారిని గుర్తించి, కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ఒరూరులో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

విజయపురం, మార్చి 2 ప్రభాతవార్త:

మండలంలోని ఆలపాకం పంచాయతీలోని ఒరూరులో తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన సంఘటనలో ఆదివారం కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ బలరాం తెలిపారు. ఒరూరుకు చెందిన గిరిబాబు హైదరాబాద్‌లో ఉద్యోగ రీత్యా వెళ్లి ఆదివారం స్వగ్రామానికి రావడంతో ఇంట్లో తలుపులు తెరిచి ఉండడం, అల్మారాల్లో వస్తువులు చిందర వందరగా ఉండడంతో చోరీ జరిగిందని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలించి ఈ నెల 19 తేదీ చోరీ జరిగిందని గుర్తించారు. ఇంట్లో రూ.3 వేలు నగదు చోరీకి గురైనట్టు తెలిపారు.

శివయ్య చల్లని చూపు చూడాలి!జనం బాగుండాలి

బియ్యపుమదుసూధనరెడ్డి

శ్రీకాళహస్తి,మార్చి 2 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరుడు మహిమాన్వితుడని ఆయన చల్లని చూపుతోనే పరిసరాలు సస్యశ్యామలమౌతు న్నా యని మాజీ శాసనసభ్యుడు బియ్యపుమదు సూధ నరెడ్డి అన్నారు. తాము గిరిప్రదక్షిణ కు ఉభయదారులు కావటం పూర్వజన్మ సుకృతమని వివరించారు. ఆదివారం గిరి ప్రదక్షిణ ఉభయదారులుగా ఎన్‌టిఆర్ నగర్‌లోని మండపం వరకు వెళ్ళిన మధుసూధనరెడ్డి అక్కడ మీడియాతో మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరుడు తన ఆలయానికి సంబంధించిన అంశాలను చాలా చక్కగా గమనిస్తుంటారని సమయం వచ్చినపుడు ఫలితాలను ప్రసాదిస్తాడని వివరించారు. అయితే భక్తితో కొలిచిన వారిని వరాలిస్తాడన్నారు.తాను శాసనసభ్యుడుగా ఐదేళ్ళ పాటు నిర్వహించిన శివరాత్రిని జనం చూసారన్నారు. ఆయనటో పాటు మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వైకాపా ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవనాయుడు,కూనాటి రమణయ్య యాదవ్, గరికపాటి చంద్ర, పగడాల రాజు,ఉత్తరాజి శరవణ కుమార్,కంఠాఉదయ్, మున్నా,జయశ్యాం, సురేష్,మునిరెడ్డి, పంతులు,పఠాన్‌ఫరీద్,ఆర్కాట్‌ముత్తు,యుగంధర్,సుధాకర్ జివికె రెడ్డి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గిరిప్రదక్షిణల్లో సహాపంక్తి భోజనాలు:

శ్రీకాళహస్తి,మార్చి 2 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిశ్వరాలయంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం గిరి ప్రదక్షిణం జరిగింది.ఈ సందర్భంగా అంజూరు వారి మండపం వద్ద భక్తులకు బోయిలకు భోజనాలు చేశారు.ఈ కార్యక్రమాల్ని ఇఒ డి.బాపిరెడ్డి శాసనసభ్యుని సతీమణి రిషితారెడ్డి సేవలందిస్తూ పంపిణి ప్రారంభించారు. స్వామి అమ్మవార్లను మోసే బోయిల గురించి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కాక ముందే బోయిలకు సంబంధించి ఇఒ పలు సూచనలు తమ సిబ్బందికి చేశారు. అందులోభాగంగా మొదట సుమారు 21కిలో మీటర్లు స్వామి అమ్మవార్లను మోసే బోయిలకు 'పంచభక్ష పరమాన్నాలు' పెట్టాలని ఆదేశించారు. ఇఒ ఆదేశాలతో ఆలయ ఉద్యోగులు చక్కటి భోజనం ఏర్పాటు చేశారు. విందుభోజనంలా తయారు చేసిన భోజనాన్ని బోయిలకు అంజూరువారి మండపం వద్ద వడ్డించారు. ఆయనే స్వయంగా బోయిలు భోజనం చేసే వరకు సేవలందించారు.అంతేకాక వారికి కావాల్సిన సదుపాయాలు కల్పించాలని కూడా సిబ్బందికి ఆదేశించారు.ఎన్‌టిఆర్ నగర్ నుంచి శుకబ్రహ్మశ్రమం వరకు ఎడతెరపి లేకుండా అడుగుడుగునా భోజనాలు అందించారు. దారి పొడవున నీళ్ళు.మజ్జిగలను అందించారు.

శ్రీకాళహస్తి మసీదుల్లో ఇఫ్తార్

భక్తి శ్రద్ధలతో నమాజులు

శ్రీకాళహస్తి,మార్చి 2 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ముస్లింలు భక్తి శ్రద్ధలతో ఉపవాసదీక్షలు చేపట్టడం అలాగే నమాజులు ఆచరించటంతో మసీ దులు కళ కళ లాడుతున్నాయి. ఈ నేప థ్యంలో ఆదివారం మసీదులు సాయం త్రం నమాజులతో పాటు ఉపవాస దీక్ష విరమణ కార్యక్రమాలను మసీదుకమి టిలు ఏర్పాటు చేసారు. జామియామస్‌సిద్‌లో ముతవల్లి అక్రం సాహెబ్ పాల్గొన్నారు. కాగా నూర్‌మస్‌జిద్‌లో ఏర్పాట్లు ఘనంగా చేపట్టారు. ఇఫ్తార్‌లో ఆష్‌తో పాటు పండ్లు సరఫరా చేసారు. ఖర్జురపుపండు,దోసపండు,పుచ్చకాయలతో పాటు ఉపవాసదీక్షలు పాటించిన వారు వారి స్తోమతకు తగ్గట్లు తన సొంత సంపాదనతో ఉపవాసదీక్ష సమయంలో తినుబండారాలుఅందించారు.

అర్హులందరికీ మూడు సెంట్ల ఇంటి స్థలాలు

ఎమ్మెల్యేబొజ్జల సుధీర్‌రెడ్డి

రేణిగుంట, మార్చి 2 ప్రభాతవార్త

అర్హులందరికీ తెలుగుదేశం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మూడు సెంట్ల ఇంటి స్థలం తో పాటు ఇల్లు నిర్మించి ఇస్తుందని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు. రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ తారకరామా నగర్ లో ఆదివారం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సిమెంటు రోడ్డు ను ప్రారంభించారు. తారక రామా నగర్ వచ్చిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలికి కర్పూర నీరాజనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు అయిన సభలో సుధీర్ రెడ్డి మాట్లాడుతూ అతి త్వరలో రేణిగుంట మండలాన్ని అభివృద్ధి చేసి రూపురేఖలను మారుస్తానని హామీ ఇచ్చారు. తమకు ఇంటి స్థలాలు రాలేదంటూ మహిళలు ఎమ్మెల్యేకు విన్నవించగా అర్హులైన ప్రతి కుటుంబానికి మూడు సెంట్ల ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో రేణిగుంట తహసీల్దార్ సురేష్ బాబు, ఈవోపీఆర్డి ప్రభురావు, కరకంబాడి కార్యదర్శి రమేష్ బాబు, రేణిగుంట మండల టిడిపి అధ్యక్షుడు ముని చంద్ర రెడ్డి, తారక రామా నగర్ క్లస్టర్ ఇంచార్జ్ బుజ్జి నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు మునిస్వామి నాయుడు, రేణిగుంట టిడిపి పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

స్వామి అమ్మవార్లకు విశేష హారతులిచ్చిన భక్తులు

శ్రీకాళహస్తి,మార్చి 2 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో కీలకమైన గిరిప్రదిక్షణ సందర్భంగా భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది.ఆదివారం గిరి ప్రదక్షిణ రావటంతో భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అడుగడుగునా స్వామి అమ్మవార్లకు హారతులిచ్చి స్వాగతించారు. తేరువీధిలో బ్రాహ్మణులు,ఆలయ అర్చకులు ఇంటింటి వద్ద హారతులిచ్చారు. అలాగే బేరివారి మండపం వద్ద నాగవల్లి కార్యక్రమాల్లో తెలుగుదేశం మాజీ కౌన్సిరల్ దుర్గాప్రసాద్ సారధ్యంలో పూజా కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాల్లో శాసనసభ్యుని సతీమణి రిషితారెడ్డి,మాజీ మార్కెటింగ్ కమిటి చైర్మెన్ రంగినేని చెంచయ్యనాయుడు,దేశం నాపయకులు మిన్నల్ రవి,వంకాయల

సిద్దులయ్య,విజయకుమార్‌నాయుడు తదితరులు హాజరయ్యారు.

కాగా జయరామారావువీధిలో ప్రవేశించిన వెంటనే ఓ సనిమాధియేటర్ ఎదురుగా ఉన్న గాజుల సత్యనారాయణ దంపతులు స్వామి అమ్మవార్లకు హాజతులిచ్చారు. కాగా జయరామారావు సర్కిల్ వద్ద పివిఆర్ బీడిఫ్యాక్టరీ యాజమాన్యం స్వామి అమ్మవార్లను నిలిపి హారతులందించారు. ఇక్కడ కొన్ని తరాలుగా స్వామి అమ్మవార్లకు పివిఆర్ కుటుంబం సారె అందిస్తున్నారు. ఆదివారం నాటి కార్యక్రమాల్లో దస్కూల్ కరస్పాండెంట్ జనార్ధన్‌రావు పవార్,పరమేశ్వరరావు పవార్ వారి కుటుంబసభ్యులు హాజరయ్యారు. అలాగే ఎన్‌టిఆర్ నగర్‌లో ఇంటింటికి స్వామిఅమ్మవార్లతో పాటు నీలకంఠేశ్వరస్వామి ఆలయం నుంచి స్వామి అమ్మవార్లకు భక్తుల నుంచి హారతులందించారు.

తిరుపతి డివిజన్

పది విద్యార్థులకు రామాయణం ప్రదర్శన

బుచ్చినాయుడు కండ్రిగ, మార్చి 2 ప్రభాతవార్త: ఈ నెల 17నుంచి జరగ నున్న పదో తరగతిపరీక్షల సన్నద్ధతలో భాగంగా మండలంలోని కల్లివెట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతుల నిర్వహణలో భాగంగా పదో తరగతి విద్యార్థులకు రామాయణంను ప్రదర్శించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రూపేష్ కుమార్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుపాధ్యాయులు యువశ్రీ మురళి తెలుపుతూ పదో తరగతి విద్యార్థులకు పాఠ్యాంశంలోని ఉపవాచకమైన రామాయణంలో కాండలు, వాక్యాలు, పాత్ర స్వభావం, వ్యాసరూప ప్రశ్న, జాతీయాలతో పాటు 24 మార్కులు వరకు ఈ ఉపవాచకం రామాయణం నుంచి అడుగుతారని ఇప్పటికే విద్యార్థులకు రామాయణం బోధనతో పాటు వివరించగా, ఒకసారి విద్యార్థులు సంపూర్ణ రామాయణం చిత్రం ప్రత్యక్షంగా కథన రూపంలో చూస్తే ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అందులో భాగంగానే రామాయణం చిత్రాన్ని పాఠశాలలో ఉన్న టీవీలో చూపిస్తూ అందులోని పాత్రలను విద్యార్థులకు ఉపయుక్తంగా వివరించి చెప్పినట్లు తెలిపారు. నేటి నుంచి గ్రాండ్ టెస్ట్‌లు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు.

పిల్లలకు ఆటలతో ఆరోగ్యం... మన వికాసం

తిరుపతి విద్య మార్చి 2 ప్రభాత వార్త

స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్డు న్యూ బాలాజీ కాలనీలో ఉన్న సిఓ భాష్యం క్యాంపస్ నందు జోనల్ ఇన్చార్జి లక్ష్మణ్ ఆధ్వర్యంలో జూనియర్స్, సబ్ జూని యర్స్ విద్యార్థులకు ఆదివారం ఇంట్రా జోనల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి నారా యణాద్రి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సునంద కుమార్ రెడ్డి, ఎస్వీయూ కామర్స్ మేనేజ్మెంట్ కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్ జయచంద్ర రెడ్డి విచ్చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు ఆటలు ఆరోగ్యంతో పాటు మనోవికాసం ఇస్తాయని పిల్లలకు నిత్యం కనీసం ఒక అరగంట నుంచి గంటపాటైన ఆటలు ఆడించాలని ప్రస్తుతం ప్రతి స్కూల్లో కూడా స్పోర్ట్స్ ఎంతో ప్రాధాన్య ఇస్తున్నాయని తెలిపారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ శ్రీనివాసులు,నేతాజీ,బాలాజీ, ఆంజనేయులు,జెడ్ సి ఓ బిందు మాధవి,హెచ్ఎంలు, విద్యార్థులు పాల్గొన్నారు.

భారతీయ జ్ఞానాన్ని విశ్వవ్యాప్తం చేయాలి

తిరుపతి విద్య మార్చి 2 ప్రభాతవార్త

భారతీయ జ్ఞానాన్ని,సనా తన ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేసేందుకు కృషి చేయాలని శ్రీశైలపీఠం జగద్గురు డాక్టర్ చన్నసిద్ధరామ పండితారాధ్య శివాచార్య మహాస్వామి పిలుపునిచ్చారు. జాతీయ సంస్కృత వర్సిటీ, బెంగుళూరుకు చెందిన అఖిల భారత వీరశైవ శివాచార్య సంస్థాన్ సంయుక్త ఆధ్వర్యంలో వర్సిటీ ఇండోర్ స్టేడియం వేదికగా శక్తివిశిష్టాద్వైతం అనే అంశంపై రెండు రోజుల పాటు జరగనున్న అంతర్జాతీయ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పలువురు పీఠాధిపతులతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శక్తివిశిష్టాద్వైతం మహత్వాన్ని ఆధునిక దార్శనికులకు అందించడం శుభపరిణామమన్నారు. సంస్కృత భాష ఔన్నత్యం అంతర్జాతీయ స్థాయిలో తెలియజేయాల్సిన అవసరం ఉందని,అధ్యాపకులు, విద్యార్థులు ఇందుకోసం కృషి చేయాలన్నారు.అనంతరం కాశీపీఠం జ్ఞానసింహాసనధీశులు డాక్టర్ మల్లికార్జున విశ్వారాధ్య శివాచార్యలు మాట్లాడుతూ ఎన్ఎస్ఈల్యో అద్వైత వేదాంత విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయి సదస్సు నిర్వహించి శక్తి విశిష్టాద్వైతం గొప్పతనాన్ని తెలియజేయడం అభినందనీయమన్నారు.ఇందులో సారాంశాన్ని గ్రహించి ఆధ్యాత్మిక తత్త్వాన్వేషణలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ సదుస్సులో వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి,డీన్ రజనీకాంత్ శుక్లా,ప్రొఫెసర్ గణపతిభట్, సతీష్,నాగరాజభట్, శివరామదాయగుడే, మనోజోండే,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన జాతీయ సమ్మైకతా శిబిరం

తిరుపతి విద్య మార్చి 2 ప్రభాతవార్త

మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్,ఎన్ఎస్ఎస్ చెన్నై ప్రాంతీయ డైరెక్టరేట్ సంయుక్త ఆధ్వర్యంలో తమిళనాడు కన్యాకుమారి వివేకానంద కాలేజ్ వేదికగా గత నెల 22 నుంచి 28వ తేదివరకు వారం రోజుల పాటు జరిగిన జాతీయ సమైక్యతా శిబిరం శుక్రవారం ముగిసింది.ఈ కార్యక్ర మానికి మహిళా వర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం నుంచి ఆంధ్రప్రదేశ్ కంటింజెంట్ లీడర్ గా డాక్టర్ యువశ్రీ, వాలంటీర్స్ రేణుశ్రీ, పావని,లిఖిత,కామాక్షి,వాణి, శైలజ హాజరయ్యారు.ఈ శిబిరంలో పలు సేవా ధృక్ప దంతో కూడిన నైపుణ్యాలను ప్రదర్శించి అధికారుల మన్ననలను పొందారు.పలు రాష్ట్రాల ఎన్ఎస్ఎస్ క్యాడెట్లతో సత్సంబంధాలను మెరుగుపరచుకోవడం, విభిన్న సంస్కృతులపై అవగాహన పెంచుకోవడమే శిబిరం ప్రధాన లక్ష్యం.ఈ సందర్భంగా పద్మావతి మహిళా వర్సిటీ వీసీ ఉమ, రిజిస్ట్రార్‌ఆచార్యరజని,కోఆర్డినేటర్‌ఆచార్య విద్యావతి,అధ్యాపకులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విజయపురం, మార్చి 2 ప్రభాతవార్త:

మండలంలోని పాతార్కాడులో ఆదివారం ఆడాప్ట్ ఏ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ అమెరికా వారి ఆర్థిక సహాయంలో పొండర్ భూపతిరాజు పీకాక్ ఆస్పత్రి వారి ద్వారా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. జంబాడ, పాతార్కాడు, కోసలనగరం, నెహ్రూనగర్ క్లస్టర్ నుంచి సుమారు 250 మంది వైద్య పరీక్షలు చేసుకున్నారు. గుండె,నరాలు, దంతము, కండ్లు, జనరల్ సర్జరీ, స్త్రీల విభాగాల నుంచి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో అంతర్జాతీయ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రవిరాజు, పీకాక్ ఆస్పత్రి ఎండీ కిరణ్, ఐఎఫ్‌టీఆర్ బోర్డు మెంబరు దొమ్మరాజు కృష్ణమరాజు, స్త్రీల వైద్యులు అనుపకిరణ్, దంత వైద్యులు జపమేరీ ప్రసన్నకుమార్, టీడీపీ నాయకులు రమేష్‌రాజు, రవి రాజు, లక్ష్మిపతిరాజు, హరికృష్ణ, కోనేటి హరికృష్ణారాజు, మార్కండేయులు, బొబ్బిలి పాల్గొన్నారు.

మూషిక వాహనంపై శ్రీ విజ్ఞేశ్వర స్వామి

పుత్తూరురూరల్, మార్చి 2 ప్రభాతవార్త:

పుత్తూరు పట్టణంలోని శ్రీ వల్లిదేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి 53వ సంవత్సరం వార్షికోత్సవం సందర్భంగా ఉదయం శ్రీ వల్లిదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుడికి విశేష అలంకరణలు చేశారు. సాయంత్రం మృత్యుంగ్రహణం అంకురార్పణం కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం విద్యుత్ దీపాలంకరణతో ప్రత్యేక పుష్పాలతో అలంకరించి మూషిక వాహనంపై విజ్ఞేశ్వర స్వామిని రాత్రి పురవీధుల్లో ఊరేగించారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణతో ప్రత్యేక పుష్పాలు అలంకరించి మంగళ వాయిద్యాల నడుమ పురవీధుల్లో ఊరేగించారు. ఉభయ దాతగా పుత్తూరుకుచెందిన శ్రీ గణపతి కలర్ కెమికల్స్ ఏఎం సాయిబాబా ఉభయ దాతలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎం.సుందరం దేవస్థానం అర్చకులు ఎస్.రవిచంద్ర గురుకుల్,ఏ.శరవణ తదితరులు పాల్గొన్నారు.

న నేడు ఆలయంలో ధ్వజారోహణం

శ్రీ వల్లిదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా సోమవారం ఉదయం ఆలయంలో ధ్వజారోహణంతో వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతుందని ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎం.సుందరం తెలిపారు. సోమవారం ఉదయం 9 గంటల నుంచి 10 వరకు ధ్వజారోహణం ఆలయ ప్రదక్షిణం, రాత్రి కమల తొట్టి వాహనంలో స్వామివారు అమ్మవారు ఊరేగింపు

డిజిటల్ అక్షరాస్యతపై అవగాహన

ఎపిఓ అనిల

కోట, మార్చి 2 ప్రభాతవార్త : డ్వాక్రా సంఘాల్లో నిరక్షరాస్యులైన మహిళలను సంపూర్ణ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఉల్లాస్ కార్యక్రమాన్ని చేపట్టిందని వెలుగు ఎపిఎం అనిల చెప్పారు. ఆమె ప్రభాతవార్త తో మాట్లాడుతూ అక్షర జ్ఞానంతో పాటు డిజిటల్ అక్షరాస్య తపైన అవగాహన కల్పిస్తు న్నామన్నారు. పదిమంది అభ్యా సకులకు ఒక కేంద్రం చొప్పున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వెసులుబాటును బట్టి రోజుకు రెండు గంటల సేపు సాధన చేసేలా కార్యక్రమాన్ని రూపొందించామ న్నారు. శిక్షణ కాలం పూర్తయ్యాక సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో మండల కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. తమ సంఘాల్లో సమావేశాల వివరాలు, బ్యాంకు లావాదేవీలకు సంబంధించి సభ్యులు తెలుసుకోవడం జరుగుతుందని చెప్పారు. రుణాలు కాలపరిమితి, చెల్లించాల్సిన వడ్డీ, నెలవారి కిస్తీలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. బ్యాంకుల్లో డబ్బులు జమ చేయడం, ఖాతాలు సరిచూసుకోవడం, దరఖాస్తులు రాయడం వంటి విషయాలను అభ్యాసకులు నేర్చుకుంటున్నారని తెలిపారు. వాట్సాప్ గ్రూపుల ద్వారా సభ్యులకు సమాచారం అందించడం తదితరవి వివరిస్తున్నట్లు తెలిపారు. మరొకరిపై ఆధారపడకుండా సంఘ సభ్యులే స్వయంగా కార్యకలాపాలు చేసుకోగలిగేలా తీర్చిదిద్దడమే ఉల్లాస్ ఉద్దేశమని తెలిపారు.

ఆలయ వంటశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

గూడూరు, మార్చి 2 ప్రభాతవార్త : శ్రీ అళఘనాథ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ బొమ్మిరెడ్డి సురేందర్‌రెడ్డి సొంత నిధులతో వాహన శాల అర్చక నివాసం వంటశాల నూతన భవనాల నిర్మించడం అభినందనీయ మని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని శ్రీ అళఘనాథ స్వామి దేవస్థానంలో పాలకమండలి మాజీ చైర్మన్ బొమ్మిరెడ్డి సురేందర్‌రెడ్డి దాతృత్వం 30లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన వాహనశాల అర్చక నివాసం వంటశాలను ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ చైర్మన్ సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో దేవస్థానంలో అనేక అభివృద్ధి పనులు జరిగాయని అలాగే ఎంతో మంది పేదవారిని చదివిస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో శశాంక్, బొమ్మిరెడ్డి సురేందర్‌రెడ్డి, డాక్టర్ జనార్దన్‌రెడ్డి, ముని గిరీష్, దశరథరామిరెడ్డి, పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, రవీందర్‌రెడ్డి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు డివిజన్

కోటలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయాలి

కోట, మార్చి 2 ప్రభాతవార్త : కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లో కిడ్నీ బాధితుల సంఖ్య నానాటికీ పెరుగుతోంది. దీర్ఘకాలిక వ్యాధులకు మందులు వాడుతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉండటంతో ఆ ప్రభావం ఊపిరితిత్తులు, కళ్లు, కిడ్నీలపై పడుతోంది. విద్యానగర్‌కు చెందిన మహేష్‌రెడ్డి అనే యువకుడు మూడేళ్ల నుంచి రెండు కిడ్నీలు దెబ్బతినడంతో నెల్లూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయిస్తున్నారు. నెలకు మూడుసార్లు రక్తం శుద్ధికి వెళ్లాల్సి రావడంతో వేలకు వేలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉందని ఆయన భార్య మల్లీశ్వరి ఆవేదన వ్యక్తం చేసింది. కోటలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేస్తే ఎంతోమంది కిడ్నీ బాధితులకు భరోసా ఉంటుందని పలువురు గుర్తు చేస్తున్నారు. కొందరు బాధితులు అటు తిరుపతికి వెళ్లి ప్రైవేటు ఆసుపత్రిలో డయాలసిస్ చేయించుకుంటున్నారు. ప్రభుత్వం అందజేసే రూ.10 వేల పింఛన్ నెలవారీ మందులకు సరిపోవడం లేదని పలువురు కిడ్నీ బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోటలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయాలని, ఆ దిశగా కూటమి నాయకులు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్‌కు విజ్ఞప్తి చేస్తున్నారు.

పేదలకు ఉచిత వాయిద్యం అందించడమే లక్ష్యం

బాలాయపల్లి, మార్చి 2 ప్రభాతవార్త: మండలం జయంపు గ్రామంలో గూడూరు సిద్ధార్థ మల్టీస్పెషల్టీ హాస్పిటల్ వారి ప్రముఖ వైద్యులచే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య నిపుణులు డాక్టర్లు తలమంచి వినోద్ కుమార్ రెడ్డి, దువ్వూరు లక్ష్మి సుధా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. గూడూరు సిద్ధార్థ మల్టీస్పెషల్టి హాస్పిటల్ వారు స్పెషలిస్ట్ వైద్యులచే గుండె, బిపి, షుగర్, కిడ్నీ, కాన్సర్, ఇంకా పలు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన రోగులకు మందులు అందజేశారు. డాక్టర్ తలమంచి వినోద్ కుమార్ మాట్లాడుతూ పేదలకు ఆరోగ్య శ్రీ కార్డు లేకున్నా తమ హాస్పిటల్ నందు ఉచితంగా లాపరోస్కోప్స్ ఆపరేషన్లు చేస్తామన్నారు. ఈ మెగా ఉచిత వైద్య శిబిరంలో ఎంపిపి గూడూరు భాస్కరరెడ్డి, వైద్య సిబ్బంది సిద్ధారెడ్డి, రవీంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి : సీఐ

వెంకటగిరి, మార్చి 2 ప్రభాతవార్త: ఈనెల 8వ తేదీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జరిగే మెగాలో, కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సీఐ ఏవి రమణ తెలిపారు. వెంకటగిరి, దక్కిలి, బాలాయపల్లి మండలాలలోని పోలీస్ స్టేషన్ పరిధిలో పరిధిలో ఉన్న కేసులను కక్షిదారులు రాజీ పడొచ్చని తెలిపారు. 56 కేసులను రాజీ అయ్యేందుకు కక్షిదారులు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని డబ్బులు వృధా చేసుకోరాదని సూచించారు. మెగా లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

30మీటర్ల దూరం... 38 గుంతలు!

తిరుపతి విద్య,మార్చి 2 ప్రభాతవార్త : ఎస్వీ వెటర్నరీ వర్సిటీలో రోడ్లు పరిస్థితి దారుణంగా ఉంది. వెటర్నరీ కళాశాల నుంచి మహిళా హాస్టల్ కు వెళ్లే రోడ్డు మార్గం 30 నుంచి 45మీటర్ల పొడవు మాత్రమే ఉంటుంది. తారురోడ్డు మార్గం అడుగడుగునా గుంతల మయమే. ఆదరమరచి నడిస్తే ఆసుపత్రిపాలుకాక తప్పదు. బోర్లపడి మొకాళ్ళు కొట్టుకుపోవాల్సిందే. ఇలా ఎంతో మంది విద్యార్థి నులు జారిపడిన సంఘటలను కోకొల్లలు. ఇక వర్షం పడితే ఆ దారిలో వెళ్లేందుకు విద్యార్థినులు భయపడు తుంటారు. మసకపడితే చాలు రోడ్డులో ప్రయాణం చేయడం సాహసోపేతమైన నిర్ణయమే అవుతుంది. రోడ్డు మరమ్మతులు చేశాం అంటూ ప్రగల్భాలు పలుకుతున్న ప్రభుత్వానికి ఇది వెటర్నరీ మహిళా జూడాల వసతి గృహాలకు వెళ్లే దారి కనబడలేదా అంటూ ఉద్యోగులు, విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీసీ బంగ్లాకు సైతం అదేదారిలో వెళ్లాల్సి రావడం గమనార్హం.

మాజీ కౌన్సిలర్ మృతి!

వెంకటగిరి, మార్చి 2 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ కౌన్సిలర్ వెంకటేశ్వర్లు అనా రోగ్యంతో మృతి చెందారు. పదో వార్డు నుండి ఆయన తెలుగుదేశం కౌన్సిలర్‌గా గతంలో గెలుపొందారు. వెంకటేశ్వర్లు మృతికి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేశ్వరరావు తదితరులు సంతాపం తెలిపారు.

హరిద్వార్‌లో జాతీయ స్థాయి జర్నలిస్ట్‌ల సమావేశాలు

వాకాడు, మార్చి 2 ప్రభాతవార్త : ఉత్తరాఖండ్ రాష్ట్రం లోని హరిద్వార్‌లో నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్టుల జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు సీనియర్ జర్నలిస్టు పాశం ఏడుకొండలు తెలిపారు. ఆదివారం ఉత్తరాఖండ్ అధ్యక్షుడు సునీల్ పాండే, కోశాధికారి రాహుల్ వర్మ, హరిద్వార్ జిల్లా యూనిట్ అధ్యక్షుడు అదెష్ త్యాగి, ప్రధాన కార్యదర్శి శివ అగర్వాల్ ఈ సమావేశాన్ని విజయవంతం చేయడంలో నిరంతరం నిమగ్నమై ఉన్నారని జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ యూనియన్ రాష్ట్ర నాయకులు పాశం ఏడు కొండలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్ఞానం శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి జాప్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పున్నం రాజు, ఎం.యుగంధర్‌రెడ్డి తదితరులుపాల్గొంటారని వారు పేర్కొన్నారు.

బడ్జెట్ అంతా మాటల కోటలే: హరిశ్చంద్రారెడ్డి

కోట, మార్చి 2 ప్రభాతవార్త: రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్‌లో మాటల కోటలు, నిధుల కోతలు తప్పించి ప్రజలకు ప్రాధాన్యత లేదని వైసీపీ తిరుపతి పార్లమెంటు యువజన విభాగం ప్రధాన కార్యదర్శి నేదురుమల్లి హరిశ్చంద్రారెడ్డి విమర్శించారు. ఆదివారం ఆయన కొత్తపాలెంలో మాట్లాడుతూ బడ్జెట్ అంచనాల్లో నిజాయితీ లేదని, ఆదాయం పెరుగుతుందని చెప్పిన లెక్కలన్నీ మోసపూరితమని ఆరోపించారు. ఎన్నికల వేళ 12వ పిఆర్‌సి ఇస్తామని, డిఎలు చెల్లిస్తామని కూటమి నేతలు హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చాక పూర్తిగా విస్మరించారని చెప్పారు. మూడు డిఎలలో ఒక్కటి కూడా ఇవ్వలేదన్నారు. వాటి గురించి బడ్జెట్‌లో ప్రస్తావన లేకపోవడం ఉపాధ్యాయ వర్గాలను నిరాశపరిచిం దన్నారు. బడ్జెట్‌లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదన్నారు. విద్యాశాఖకు బడ్జెట్ కేటాయింపులో సరైన ప్రాధాన్యత లేదన్నారు. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మనబడి, నాడు-నేడు రెండో విడతలో 8వేల కోట్లు బడ్జెట్‌తో 23 వేల ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజిలకు సమగ్ర మార్పులకు శ్రీకారంచుట్టారని గుర్తుచేశారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు, కూటమి నాయకులు ఆర్భాటంగా ప్రచారం చేశారని చెప్పారు. 18 నుంచి 59 ఏళ్ల మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామని ప్రకటించి కరపత్రాలను కూడా అందజేశారని గుర్తు చేశారు. నేడు బడ్జెట్‌లో ఆ ప్రస్తావనే లేదన్నారు.

వాకాడులో శానిటేషన్‌పై డ్రైవ్

వాకాడు, మార్చి 2 ప్రభాతవార్త: జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు వాకాడు లోని గత రెండు రోజుల నుండి పంచాయతీ అధికారిని ప్రవళిక ఆధ్వర్యంలో శానిటేషన్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఆదివారం వాకాడులోని బీసీ కాలనీ, బజార్ మెయిన్, పాత దళితవాడ, అశోక్ పిల్లర్ సెంటర్ లో శానిటేషన్ పై డ్రైవ్ జరిగింది. తడి చెత్త పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించారు. మండల పరిషత్ ఈఓపిఆర్డి ఉమామహేశ్వరావు పర్యవేక్షణలో నాడెప్ తోటలను సంపద కేంద్రాలలో పరిశీలించి పలు సూచనలు సలహాలను అందజేశారు.

విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

గూడూరు, మార్చి 2 ప్రభాతవార్త: రోటరీ క్లబ్ గూడూరు వెస్ట్ ఆధ్వర్యంలో బనిగిసాహెబ్ పేటలోని జ్యోతిరావుపూలె బీసీ గురుకుల పాఠశాలలో రిటైర్డ్‌జోనల్ సెక్రటరీ దానంజయరెడ్డి సహకారంతో విద్యార్థులకు విద్యా సామాగ్రి అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ చోళవరం గిరిబాబు, రొటేరియన్స్ సనత్ కుమార్‌రెడ్డి శేగు, శ్రీనివాసులు, సిద్దారెడ్డి, హరినాథ్‌రెడ్డి, ప్రిన్సిపల్ అంజనీ, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి!

గూడూరు, మార్చి 2 ప్రభాతవార్త: కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం గూడూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామం సమీపంలోని కట్టలమ్మ గుడి దగ్గర చోటు చేసుకుంది. వివరాల మేరకు చెన్నూరు గ్రామానికి చెందిన అల్లూరు మురళీరెడ్డి (58), మరో వ్యక్తి రమణారెడ్డిలు వాకింగ్ చేస్తూ ఉండగా కారు వచ్చి ఢీ కొట్టడంతో అల్లూరు మురళీరెడ్డి అక్కడికక్కడే మృతి చెందగా, రమణారెడ్డి అనే వ్యక్తికి తీవ్రంగా గాయాలైన్నట్లు స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్ తెలిపారు.

జనసేన ప్లీనరీ నియోజకవర్గ ఇన్చార్జిగా జంపాల

వెంకటగిరి, మార్చి 2 ప్రభాతవార్త : జనసేన పార్టీ ప్లీనరీ సమావేశాల వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జిగా జంపాల ప్రకాష్‌ను పార్టీ అధిష్టానం నిర్మించింది. ప్లేన్ డే సమావేశానికి నియోజకవర్గంలో నుండి పార్టీ కార్యకర్తల్లో నాయకులను తరలించేందుకు బాధ్యతలు అప్పగించారు. ప్లీనరీ సమావేశాల బాధ్యతను తనకు పవన్ కళ్యాణ్, వేములపాటి అజయ్‌కుమార్ తనకిచ్చిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

వాకాడు, మార్చి 2 ప్రభాతవార్త: వాకాడు మండలంలోని రైతు సేవా కేంద్రాలలోని దాని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారిని దీప తెలిపారు. ఆదివారం ఆమె ప్రకటనలో తెలిపారు. మండలంలోని వరి కోతలు విస్తృతంగా జరుగుతున్నాయని, రైతులు రైతు భరోసా కేంద్రాలలో గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా తమ అంగీకరాని తెలియజేస్తే ప్రభుత్వ నిబంధన ప్రకారం తెలియజేస్తారన్నారు. రైతులు అవసరమైన వారు వ్యవసాయ సహాయకులు ద్వారా వివరాల అని తెలుసుకోవాలని కోరారు.

మాజీ మున్సిపల్ చైర్మన్ పరామర్శించిన ఎమ్మెల్యే

వెంకటగిరి, మార్చి 2 ప్రభాతవార్త : మున్సిపల్ మాజీ చైర్మన్ అల్లం చంద్ర మోహన్‌ను ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పరామర్శించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. టిడిపి నాయకుడు కుట్టు మురళి కూడా ఎమ్మెల్యే పరామర్శించారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ రాజేశ్వరరావు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఆనంద్ తదితరులు ఉన్నారు.

బేరివారి మండపం వద్ద 'నాగవల్లి'

ప్రభాతవార్త-శ్రీకాళహస్తి శ్రీకాళహస్తీశ్వరాయంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ప్రతి ఒకటీ ప్రత్యేకతే. సంప్రదాయాలు, సంస్కృతికి తార్కాణమే. వివాహ వ్యవస్థకు సంబంధించి పూస గుచ్చినట్లు భావి తరాలకు మార్గదర్శకంగా నిర్వహిస్తున్నారు. కళ్యాణోత్సవం రోజు వివాహ వ్యవస్థను యువతకు మార్గదర్శకం కాగా గిరి ప్రదక్షిణలో బేరివారి మండపం వద్ద 'నాగవల్లి కార్యక్రమం 'గమనించదగ్గది. వివాహం అయిన మూరో రోజు 'పుట్టింటి నుంచి నల్లపూసల్ని'అందించే సంప్రదాయం ఉంది. ఈ మేరకు ఆదివారం స్వామి అమ్మవార్లు గిరిప్రదిక్షిణకు వెళ్ళు సమయంలో బేరివారి మండపం వద్ద ఆపి నాగవల్లి నిర్వహించారు. స్వామి అమ్మవార్లతో పాటు ఉభయదారులు బియ్యపు కృష్ణారెడ్డి, శాసనసభ్యుడు మధుసూదనరెడ్డి, పవిత్రారెడ్డిలు వెంటరాగా ఉత్సవం కన్నుల పండువగా మారింది. బేరివారి మండపం వద్ద సాంప్రదాయంమేరకు నిలపిఉత్సవం నిర్వహించారు. ఇక్కడ ఆలయ ఉపప్రధానార్చకులు సంబంధం గురుకుల్ సంఘం వారు అందించిన నల్లపూసల్ని అందించగా మరో ఉపప్రధానార్చకులు సంబంధం గురుకుల్ అమ్మవారి మెడలో ధరింపజేశారు. ఉభయదారులకు స్వామిఅ మ్మవార్ల తీర్థ ప్రసాదాల్ని అందించారు. ఈ కార్యక్రమాల్లో ఇఓ పాల్గొన్నారు.

కన్నుల పండువగా గరుడవాహనసేవ

శ్రీకాళహస్తిరూరల్, మార్చి 2 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మండలంలోని తొండమాన్ పురంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఓ పండగ వాతావరణం చోటుచేసుకుంది. ఉదయం స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవానికి విశేష సంఖ్యలో చుట్టూ పక్కల గ్రామాల నుంచి భక్తులు కదలి వచ్చారు. ఉదయం నుంచి ఆలయం ఆవరణలో కళ్యాణోత్సవానికి చక్కటి ఏర్పాట్లు చేసారు. ఆలయ ఆవరణలో కళ్యాణానికి వేదికను ఏర్పాటు చేసారు. కళ్యాణ కార్యక్రమాలను ఆలయ అర్చకులు బాబు, కృష్ణ, జయకుమార్, రమణాచార్యులు గోపి, మాధవాచార్యులు నిర్వహించగా ఏర్పాట్లను డెప్యూటీ ఇఓ దేవేంద్రబాబు, సూపరింటెండెంట్ జ్ఞాన ప్రకాష్, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవికుమార్‌రెడ్డిలు పర్యవేక్షించారు. కళ్యాణోత్సవం పూర్తి అయిన తరువాత గరుడసేవను నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులకు భోజనాలతో పాటు ప్రసాదాలు అందించారు.

మేనిఫెస్టో అమలు చేస్తున్న ఘనత సిఎం

- ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్
- అనుక్షణం పేదల్ని పైకి తెచ్చేందుకు ఆలోచన
- కుప్పంలో రెట్టింపు అభివృద్ధికి చర్యలు !!

కుప్పం, మార్చి 2 ప్రభాతవార్త : ఎన్నికల సమయంలో ప్రకటించిన మేనిఫెస్టోను అమలు చేస్తున్న ఘనత సిఎం చంద్రబాబునాయుడుకే దక్కుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నంతో కలసి ఆయన మాట్లాడారు. వైకాపా పాలనలో కుప్పంలో కుంటుపడిన అభివృద్ధిని రెట్టింపు చేసి అభివృద్ధి చేసేలా సిఎం చంద్రబాబు చర్యలు చేపట్టారన్నారు. కుప్పం అభివృద్ధి పనుల పరిశీలనకు కడ ఏర్పాటు చేయడంతో పాటు ఐఎఎస్ అధికారిని నియమించారన్నారు. కుప్పం మున్సి పాలిటీకి 92కోట్ల నిధులు మంజూరు చేశారని త్వరలోనే పనులు మొదలవుతాయన్నారు. ఇదివరకే నియోజకవర్గంలో 30 కోట్ల ఉపాధిహామీ నిధులతో సిసి రోడు నిర్మించడం జరిగిందన్నారు. పాడి రైతులను ఆదుకు నేందుకు వెయ్యి గోకులం షెడ్లు మంజూరు చేశారన్నారు. ఉమ్మడి జిల్లాలోనే కుప్పంలో ప్రస్తుతం రోజుకు 4లక్షల లీటర్ల పాల ఉత్పత్తి అవుతోందని దీన్ని పది లక్షల లీటర్లకు పెంచేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు ద్వారా పైలట్ ప్రాజెక్టు కింద కుప్పంలో ఉన్న పాడి ఆవులు పేయదూడలకు జన్మనిచ్చేలా రెండువేల విలువ చేసే సీరంను ఇంజక్షన్ల రూపంలో వేయడం జరుగుతోందన్నారు. రానున్న ఐదేళ్లలో కుప్పంలో 30వేల మందికి ఉపాధి కల్పనే లక్ష్యంగా చర్యలు చేపట్టారన్నారు. నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారంకు జననాయకుడు పోర్టల్‌ను అందుబాటులో తెచ్చారన్నారు. ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ కుప్పంను సిఎం చంద్రబాబునాయుడు అన్ని విధాలా అభివృద్ధి చేస్తారన్నారు. పార్టీ కోసం కష్టపడే వారికి సిఎం తప్పక తగు గుర్తింపు కల్పిస్తారని అందుకు టిటిడి బోర్డుసభ్యుడు వైద్యం శాంతారాం ఉదాహరణగా నిలుస్తారన్నారు. సమావేశంలో టిటిడి బోర్డుసభ్యుడు వైద్యం శాంతారాం, మాజీ ఎంపిపి వెంకటేష్, మహిళా నేత భాగ్యలక్ష్మి త్రిలోక్ పాల్గొన్నారు.

గ్రామాల్లో కన్నులపండువగా గిరిప్రదక్షిణ వేడుకలు : విరివిగా అన్నదానాలు

తొట్టంబేడు, మార్చి 2 ప్రభాతవార్త: ప్రతి ఏడాది మహాశివరాత్రి సంబరాల్లో భాగంగా గిరిప్రదక్షిణ రోజున నిర్వహించే గిరిప్రదక్షిణ వేడుక అత్యంత ప్రజాదరణ పొందుతోంది. ఈనేపథ్యంలో స్వామి అమ్మవార్లు ఆదివారం ఉదయం శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి బోయిలపై వెళ్లడంతో కన్నులపండువగా సాగింది. ఆలయం నుంచి బయలుదేరిన తర్వాత తొట్టంబేడు మండలంలోని రామచంద్రాపురం, శివనాథపురం, కొత్తకండ్రిగ, చిట్టత్తూరు, లక్ష్మిపురంల వద్ద స్వామి అమ్మవార్లకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పందిళ్ల వద్ద వీరిని కొలువుతీరుస్తారు. గ్రామాల్లో ఉన్న ఉభయదారులు స్వామి అమ్మ వార్లకు పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేకపూజలు చేసుకుంటారు.

అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారు. రామచంద్రాపురం గ్రామస్తులు ఇ.సుబ్బలక్ష్మమ్మ, గోపిల కుటుంబసభ్యులు ఉభయ దారులుగా వ్యవహరించి ఉత్సవమూర్తులకు ప్రత్యేకపూజలు చేయించారు. పల్లకిలో స్వామి అమ్మవార్లు రావడంతో శ్రీకాళహస్తి-పిచ్చాటూరు మార్గం రంగవళ్లులతో నిండిపోయింది. ఓవైపు భక్తులు గిరిప్రదక్షిణకు అశేషసంఖ్యలో తరలిరావడంతో సందడి నెలకొంది. స్వామివారికి పూజలు నిర్వహించే చోట భక్తులకు పులిహోర, చక్కెరపొంగళి, దద్దోజనం, మజ్జిగ, నిమ్మరసం పంపిణీ వంటివి నిర్వహించారు. కైలాసగిరి కాలనీ వద్ద చెంచయ్య యాదవ్ కుటుంబ తరఫున భక్తులకు గుగ్గళ్లు, మజ్జిగను పంపిణి చేసారు. కాగా నాయిబ్రాహ్మణకాలనీ వద్ద నాయిబ్రాహ్మణులు భక్తులకు అన్నదానం నిర్వహించారు.

ప్రతి ఏడాది అంగరరంగ వైభవంగానిర్వహించే కార్యక్రమం కన్నులపండువగా సాగింది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో జరిగే స్వామిఅమ్మవార్ల కళ్యాణోత్సవానికి ముక్కోటిదేవతలను తిరిగి పంపడానికే గిరిప్రదక్షిణ జరుగుతుంది. ఏది ఏమైనా సోమవారం గిరిప్రదక్షిణ కన్నులపండువగా జరిగింది. ఉత్సవమూర్తుల ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు సిఐ, ఎస్ఐలు బందోబస్తును చేపట్టారు.